# ప్రజా తపన

prajathapana.com

News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 114 శనివారం 17 జూన్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


## జూన్ 19న శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల

**ప్రజా తపన ,తిరుమల**



భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా టిటిడి షెడ్యూల్ ప్రకారం తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్ల కోటాను విడుదల చేస్తోంది. ఇందులో భాగంగా సెప్టెంబరు నెల కోటాను జూన్ 19న విడుదల చేయనుంది. భక్తులు వెబ్ సైట్ లో వీటిని బుక్ చేసుకోవచ్చు. సెప్టెంబరు నెలకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాద పద్మారాధన ఆర్జిత సేవల ఆన్ లైన్ లక్కీడిప్ కోసం జూన్ 19వ తేదీ ఉదయం 10 గంటల నుండి 21వ తేదీ వరకు ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్ లో టికెట్లు పొందిన వాళ్లు సొమ్ము చెల్లించి వాటిని ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.

కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకార సేవాటికెట్లను జూన్ 22వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. సెప్టెంబర్ నెల కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకార సేవ వర్చువల్ సేవల కోటాను, అదేవిధంగా వాటికి సంబంధించిన దర్శన టికెట్ల కోటాను జూన్ 22వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. సెప్టెంబర్ నెల ఆంగప్రదక్షిణం టోకెన్ల కోటాను జూన్ 23వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. జూన్ 22న శ్రీవారి పవిత్రోత్సవాల సేవాటికెట్ల విడుదల తిరుమల శ్రీవారి ఆలయంలో ఆగస్టు 27 నుంచి 29వ తేదీ వరకు జరుగనున్న పవిత్రోత్సవాల సేవా టికెట్ల కోటాను జూన్ 22వ తేదీ ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్ లైన్ లో విడుదల చేయనుంది.

## టిడ్కో ఇళ్లతో ప్రజల్లో ఆనందం

**ప్రజా తపన ,విజయవాడ :**



రాష్ట్రంలోని అతిపెద్ద టిడ్కో లే అవుట్లలో ఒకటైన కృష్ణా జిల్లా గుడివాడ మున్సిపాలిటీ పరిధిలోని మల్లాయపాలెంలో 77 ఎకరాల్లో నిర్మించిన 8,912 టిడ్కో ఇళ్లను సీఎం జగన్ ప్రారంభించారు. మరో 178.63 ఎకరాల్లో సిద్ధం చేసిన 7,728 మందికి ఇళ్ల పట్టాలు, కడుతున్న 4,500 ఇళ్లకు పట్టాలను కూడా నేడు పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,43,600 మంది లబ్ధిదారులకు 300 చ.అ. టిడ్కో ఇళ్లను ప్రభుత్వం కేవలం రూపాయికే అన్ని హక్కులతో అందజేస్తోంది. టిడ్కో గృహ సముదాయాన్ని ప్రారంభించడానికి ముందుగా అక్కడే ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. మల్లాయపాలెం టిడ్కో లే అవుట్‌లోని టిడ్కో ఇళ్ల మధ్య నుంచి సీఎం రోడ్ షో కొనసాగింది. రోడ్ షోలో సీఎంకు అపూర్వ స్వాగతం పలికారు వైసీపీ శ్రేణులు. దారిపొడవునా పూల వర్షం కురిపించారు. తమ సొంతింటి కల నెరవేర్చిన సీఎం జగన్‌కు గుడివాడ జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జోగి రమేష్, ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి కొడాలి నాని, పేర్ని నాని, ఎంపీలు వల్లభనేని బాలశౌరి, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యేలు పేర్ని నాని, కైలే అనిల్ కుమార్, సింహాద్రి రమేష్ బాబు, వల్లభనేని వంశీ పాల్గొన్నారు. 16,601 కోట్ల రూపాయల ఖర్చు పెట్టి టిడ్కో ఇళ్లు ఇచ్చామన్నారు జగన్. టీడీపీ మాత్రం ఆ ఇళ్ల పేరుతో 3 లక్షల రూపాయలు

02



## మండుతున్న జూన్

**ప్రజా తపన ,హైదరాబాద్:**

జూన్‌లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఇది గతంలో ఎన్నడూ లేనంతగా ఉష్ణోగ్రతలు ఈ ఏడాది జూన్ ప్రారంభంలో నమోదైనట్టు యూరోపియన్ యూనియన్ యొక్క కోపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీస్ శాస్త్రవేత్తలు గురువారం ప్రకటించారు. వేడి కారణంగా ఈ నెలలో పారిశ్రామిక పూర్వ స్థాయిల కంటే 1.5అ కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు పెరిగాయని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. జూన్ ప్రారంభంలో 2023 అత్యంత వేడి సంవత్సరంగా మారే అవకాశం ఉన్నందున ప్రపంచం సగటు ఉష్ణోగ్రత రికార్డును బద్దలు కొట్టిందని వారు చెబుతున్నారు. జూన్ ఆరంభంలో గ్లోబల్ టెంపరేచర్లు ఏడాది అత్యధికంగా నమోద య్యాయని చెప్పారు. ప్రపంచం జూన్

02

## 21 నుంచి మోడీ అమెరికా టూర్

**రెడ్ కార్పెట్ కు సిద్ధమవుతున్న అగ్రరాజ్యం**

**ప్రజా తపన ,న్యూఢిల్లీ :**



ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికేందుకు రెడీ అవుతున్నారు అమెరికాలోని ప్రముఖులు. తమ దక్కిన అద్భుతమైన అవకాశంగా అభివర్ణిస్తున్నారు అక్కడి ప్రజా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు. ప్రధాని మోదీ రాక సందర్భంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్. వచ్చే వారం అమెరికా పర్యటనకు వెళ్లనున్న ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా-భారత్‌ల మధ్య వాణిజ్య సంబంధాలపై కృషి చేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు అమెరికా ప్రతినిధి అమీ బెరా గురువారం (స్థానిక కాలమానం) తెలిపారు. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ ఆహ్వానం మేరకు, ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 21 నుండి జూన్ 24 వరకు జూలో రాష్ట్ర పర్యటనలో ఉంటారు. తన పర్యటనలో, అతను రెండవసారి అమెరికా కాంగ్రెస్

02

## చికెన్ ప్రియులకు ధరల షాక్

**ప్రజా తపన ,హైదరాబాద్ :**



తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు అమాంతం పెరిగిపోయాయి. నెల వ్యవధిలో రెట్టింపు ధరలు పలుకుతున్నాయి. కిలో చికెన్ ధర 300 రూపాయలు దాటిపోయింది. ఫలితంగా చికెన్ ప్రియులు నిరాశ చెందుతున్నారు.తెలుగు రాష్ట్రాల్లో మాంస ప్రియులకు చికెన్ ధరలు షాకిస్తున్నాయి. గత నెలలో ఓ మాదిరిగా ఉండగా. ఇప్పుడు అమాంతం పెరిగి పోయాయి. కేవలం నెల రోజుల వ్యవధిలోనే

02

## ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు గడువు పొడిగింపు

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**



ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు జూన్ 14తో ముగియడంతో 'భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ' కీలక నిర్ణయం తీసుకుంది. ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరో మూడు నెలలు గడువు ఇస్తున్నట్లు వెల్లడించింది. గతంలో మార్చి 15 నుంచి ఉచితంగా అప్‌డేట్ చేసుకునే అవకాశం కల్పించగా.. ఆ గడువు జూన్ 14తో ముగిసింది. దీంతో ఆ గడువును సెప్టెంబర్ 14వరకూ పొడిగిస్తున్నట్లు తాజాగా %ఖ×ణూ×% ప్రకటించింది. ఈ గడువు కూడా ముగిస్తే ఆధార్ అప్‌డేట్ చేసేందుకు ప్రజలు డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది.

యూఐడీఏఐ నిబంధనల ప్రకారం.. ప్రతి పదేళ్లకోసారి ఆధార్‌కు సంబంధించిన వివరాలను అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. దీనికి ఆయా

02

## ప్రొఫెసర్ హరగోపాల్‌పై..'ఉపా' కేసు దారుణం

**తీవ్రంగా ఖండించిన సీపీఐ**

**కేసీఆర్ స్పందించాలి**


**బీహార్ సభకు కేసీఆర్, జగన్,**

**చంద్రబాబు రావాలి**

**జగన్‌పై బీజేపీ మొక్కుబడి వ్యాఖ్యలు**

**సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ**

**ప్రజా తపన ,అమరావతి**




ప్రొఫెసర్ హరగోపాల్‌పై చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద కేసు నమోదు చేయడం దారుణమని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రొఫెసర్ హరగోపాల్‌పై దేశ ద్రోహం కేసు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని తప్పుపట్టారు. హరగోపాల్ ఒక ప్రొఫెసర్ అని, ఆయనకు ఎవరితోనూ సంబంధాలు లేవని నొక్కిచెప్పారు. హరగోపాల్‌పై కేసు పెట్టడాన్ని వ్యతిరేకించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పని చేసిన వ్యక్తి హరగోపాల్ అని నారాయణ గుర్తుచేశారు. దీనిపై తెలంగాణ సీఎం కేసీఆర్ స్పందించాలని, కేసీఆర్ జోక్యం చేసుకుని హరగోపాల్‌పై ఎలాంటి కేసు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. లేకుంటే కేసీఆర్‌ను ఉద్యమ ద్రోహిగా చూడాల్సి ఉంటుందన్నారు. గతంలో వరవరరావుపైనా ఇలానే దేశద్రోహం కేసు పెట్టారని, ఆయన్ని జైల్లో వేశారని వివరించారు. మహిళలను కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అవమానిస్తోందని, న్యాయం కోసం పోరాటం

02

# టిడ్కో ఇళ్లతో ప్రజల్లో ఆనందం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలపై భారం వేసిందని గుర్తు చేశారు. ఇది ఇరవై ఏళ్లు ఉండేలా చేసిందన్నారు. ఇందులో చంద్రబాబు చేసిందేంటని ప్రశ్నించారు. చంద్రబాబు గుమస్తాగిరి కూడా సరిగా చేయలేదని ఎద్దేవా చేశారు. గుడివాడలో పేదలకు చంద్రబాబు ఒక్క సెంటు స్థలం, ఇళ్లు కూడా ఇవ్వలేదన్నారు సీఎం జగన్. 8,659 ఇళ్లకు అదనంగా జూలై 7న మరో 4,200 ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్రంలో 30.68 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 వేల జగనన్న కాలనీలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. వీటి వెలువ రూ.2 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు.

రాష్ట్రంలో తాము నిర్మిస్తున్నవి ఇళ్లు కాదని.. కాలనీలని పునరుద్ఘాటించారు సీఎం జగన్. అధికారంలోకి వస్తే ఉచితంగా టిడ్కో ఇళ్లు ఇస్తామని చెప్పిన మాటకు కట్టుబడి హామీని నెరవేర్చామన్నారు. జగనన్న కాలనీల్లో 16,240 కుటుంబాలు నివాసం ఉండబోతున్నాయని వివరించారు. ఒక్క గుడివాడ నియోజకవర్గంలోనే 13,140 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామని గుర్తు చేశారు సీఎం జగన్. ఇప్పుడు వాటి రేటు 7 లక్షల వరకు ఉంటుందన్నారు. ఇళ్లు కట్టడం పూర్తైతే ఆ రేటు 15 నుంచి 20 లక్షల రూపాయలు అవుతుందన్నారు. 16,601 కోట్ల రూపాయల ఖర్చు పెట్టి టిడ్కో ఇళ్లు ఇచ్చామన్నారు జగన్. టీడీపీ మాత్రం ఆ ఇళ్ల పేరుతో 3 లక్షల రూపాయలు ప్రజలపై భారం వేసిందని గుర్తు చేశారు. ఇది ఇరవై ఏళ్లు ఉండేలా చేసిందన్నారు. ఇందులో చంద్రబాబు చేసిందేంటని ప్రశ్నించారు. చంద్రబాబు గుమస్తాగిరి కూడా సరిగా చేయలేదని ఎద్దేవా చేశారు. గుడివాడలో పేదలకు చంద్రబాబు ఒక్క సెంటు స్థలం, ఇళ్లు కూడా ఇవ్వలేదన్నారు సీఎం జగన్. 8,659 ఇళ్లకు అదనంగా జూలై 7న మరో 4,200 ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్రంలో 30.68 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామని గుర్తు చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా 17 వేల జగనన్న కాలనీలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. వీటి వెలువ రూ.2 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. గుడివాడలో టిడ్కో గృహ సముదాయాన్ని ప్రారంభించిన సీఎం జగన్ అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. టిడ్కో గృహ సముదాయంలో వైఎస్సార్ విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. మల్లాయపాలెం టిడ్కో లే అవుట్‌లోని టిడ్కో ఇళ్ల మధ్య నుంచి సీఎం రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోలో సీఎంకు అపూర్వ స్వాగతం పలికారు. దారిపొడవునా ప్రజలు పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జోగి రమేష్, ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి కొడాలి నాని, పేర్ని నాని, ఎంపీలు వల్లభనేని బాలశౌరి, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యేలు పేర్ని నాని, కైలే అనిల్ కుమార్, సింహాద్రి రమేష్ బాబు, వల్లభనేని వంశీ పాల్గొన్నారు. జగన్ సంకల్పం వల్లే ఇళ్లుడివాడలో పేదల ఇళ్ల నిర్మాణం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చలవే అన్నారు ఎమ్మెల్యే కొడాలి నాని. టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమంలో జగన్‌తో కలిసి పాల్గొన్నారు. పేదలకు ఇళ్లు ఇవ్వాలన్న వైఎస్ కలను నేడు సీఎం జగన్ మోహన్ రెడ్డి ద్వారా నెరవేరుతతోందని అన్నారు. గుడివాడలో మంగాయాపాలెంలో టిడ్కో గృహాల పంపిణీ చేపట్టడానికి గుడివాడ వచ్చిన సీఎం జగన్ కు ధన్యవాదాలు తెలిపారు నాని. రూ.800 కోట్ల ప్రాజెక్టుకు గత ముఖ్యమంత్రి చంద్రబాబు కేవలం రూ.180 కోట్లు మాత్రమే చెల్లించారని పేర్కొన్నారు. అందులో కూడా రూ.160 కోట్లు కేంద్రమే ఇచ్చిందని అన్నారు. ఇప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అందుకే రూ.400 కోట్లు ఈ ప్రాజెక్టుకు కేటాయించారని చెప్పుకొచ్చారు నాని. కానీ చంద్రబాబు గుడివాడ వచ్చిన ప్రతీసారి కబుర్లు చెప్పి వెళ్లిపోతాడని దుయ్యబట్టారు.

ఎన్టీఆర్ సొంత ఊరు గుడివాడకు చంద్రబాబు చేసింది ఏమీ లేదని మండిపడ్డారు కొడాలి నాని. ఈ కార్యక్రమంలో కొడాలి నాని మాట్లాడుతూ చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. దమ్ముంటే చంద్రబాబు గుడివాడలో పోటీ చేయాలని సవాల్ విసిరారు. టీడీపీ హయాంలో వేసిన రోడ్లు మూడు నెలలకే గుంతలు పడ్డాయని విమర్శించారు. తాను కూడా చంద్రబాబు మాటలు విని ఉంటే చరిత్రహీనుడ్ని అయ్యే వాడినని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుపేదలకు లక్ష ఎకరాలను ఇంటి స్థలాల కోసం సీఎం జగన్ ఇచ్చారని చెప్పారు. ఆ ఇళ్ల కోసం రూ.15 లక్షల కోట్లు వెచ్చిస్తున్నారన్న ఆయన గుడివాడ ప్రజల కోసం చంద్రబాబు ఒక ఎకరం కూడా కొనుగోలు చేసినట్టు చూపించినా రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు.గుడివాడలో 20 ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద ప్రజలకు టిడ్కో గృహాల ద్వారా సొంతింటి కల తీరనుంది. గుడివాడ నియోజకవర్గం పరిధిలో దాదాపు 10 వేల మందిపైగా పేదలకు ఇళ్ల స్థలాల కోసం 2007 లో పాదయాత్ర చేశారు కొడాలి నాని. అప్పట్లో గుడివాడ నుంచి హైదరాబాద్ వరకూ 320 కి.మీ పాద యాత్ర చేశారు. అప్పటి సీఎం దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి పేదలకు ఇళ్ల పై వినతిపత్రం అందజేశారు. రెండోసారి సీఎం అవ్వగానే మల్లాయపాలెంలో 77.46 ఎకరాలను సేకరించి పేదలకు పంపిణీ చేశారు. ఆ ఇళ్ల నిర్మాణం ఇప్పటికి పూర్తి అవ్వడంతో నేడు పేదలకు సీఎం జగన్ పంపిణీ చేయనున్నారు. ఈ ఇళ్ళ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.799.19 కోట్లు ఖర్చు చేసింది. టిడ్కో ఇళ్లకు అదనంగా మరో 178.63 ఎకరాలు సేకరించి మొత్తం 7,728 మంది పేదలకు పంపిణీ చేయనున్నారు. గుడివాడ శివారు మల్లాయపాలెంలో టిడ్కో ద్వారా నిర్మించిన ఇళ్లను నేడు సీఎం జగన్ పేదలకు అందించారు. ఇక్కడ 77.46 ఎకరాలలో ఒకే చోట 8 వేల 912 టిడ్కో ఇళ్లు నిర్మాణం చేపట్టి రాష్ట్రంలోనే అతిపెద్ద లే అవుట్ ను నిర్మించింది. సీఎం పర్యటన నేపథ్యంలో సభాప్రాంగణంతో పాటు లే అవుట్ వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు జిల్లా నాయకులు. ఈ మేరకు ఉదయం తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి మల్లాయపాలెం లే అవుట్‌కు చేరుకొన్నారు జగన్. హెలిపాడ్ నుంచి టిడ్కో ఇళ్ల సముదాయానికి చేరుకొని అక్కడ ఉన్న ఫ్లాట్లను పరిశీలించారు. అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. సీఎంకు మాజీ మంత్రి కొడాలి నాని, మంత్రి జోగి రమేష్, ఎంపీలు వల్లభనేని బాలశౌరి, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యేలు పేర్ని నాని, కైలే అనిల్ కుమార్, సింహాద్రి రమేష్ బాబు, వల్లభనేని వంశీ తదితరులు స్వాగతం పలికారు

# చికెన్ ప్రియులకు ధరల షాక్

(మొదటిపేజీ తరువాయి)

ధరలు రెట్టింపు అయ్యాయి. ఏప్రిల్ 1న కేజీ చికెన్ ధర సుమారు రూ.150 ఉంటే?. ప్రస్తుతం రూ.300 దాటిపోయింది. బ్రాయిలర్ చికెన్ ఇప్పుడు రికార్డు స్థాయిలో రూ.300 పలుకుతుంది. ఇక స్కిన్‌లెస్ చికెన్ చూస్తే?. రూ.320కి చేరింది. లైవ్ చికెన్ ధర రూ.160కి పెరిగింది. ఇక ఆంధ్రప్రదేశ్ లో కూడా చికెన్ ధరలు రూ.330 వరకు చేరాయి.ఫలితంగా చికెన్ అంటేనే మాంస ప్రియులు అమ్మో అంటున్నారు. రేట్ల ఎఫెక్ట్ తో కొనుగోళ్లు కూడా తగ్గుముఖం పట్టాయి. మరికొద్దిరోజులు కూడా ఇలాంటి పరిస్థితులే ఉండొచ్చని వ్యాపార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి .వాతావరణం లో మార్పుల కారణంగా కోడిపిల్లలు చనిపోతాయని, చికెన్ ధరలు పెరగడానికి ఇదొక కారణమని వ్యాపారులు చెబుతున్నారు. కోళ్ల దాణా, రవాణా ఖర్చులు కూడా భారీగా పెరిగాయని, ఇవి కూడా ధరలు పెరగడానికి కారణమని అంటున్నారు. ఏటా సమ్మర్ లో చికెన్, మటన్ ధరలు పెరుగుతాయి. ప్రస్తుతం ఇదే కొనసాగుతుందని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. రేట్లు పెరగడంతో సామాన్యులు కోడి మాంసం కొనుగోలు పరిమాణాన్ని తగ్గిస్తున్నారు. వేసవికాలంలో కోళ్ల మరణాలు సాధారణమే.. కానీ ఈసారి మాత్రం ఎక్కువ సంఖ్యలో కోళ్లు చనిపోతున్నాయని పౌల్ట్రీ రైతులు చెబుతున్నారు. కోళ్లను ఎండ వేడిమి నుంచి కాపాడేందుకు నీళ్లు చల్లుతూ.. ఆ చుట్టుపక్కల వాతావరణం చల్లబరిచే ప్రయత్నం చేస్తున్నా పెద్దగా ఫలితం లేదంటున్నారు. అలాగే ఈ ఎండల దెబ్బకు కోళ్లు సరిగా ఆహారం తీసుకోవడం లేదు.. దీంతో కోడి బరువు కూడా తగ్గుతోందంటున్నారు. ఫలితంగా మాంసం ఉత్పత్తిపై ప్రభావం పడుతోంది అంటున్నారు.తెలుగు రాష్ట్రాల్లో ఎండలు కోళ్ల పెంపకంపై కూడా ప్రభావం చూపుతున్నాయి. దీంతో మార్కెట్లో చికెన్ ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. చికెన్ ప్రియులు ఈ ధరలు చూసి షాక్ అవుతున్నారు. చికెన్ ముక్క తినాలన్నా జేబుకు చిల్లు తప్పడంలేదంటున్నారు. సహజంగా వేసవిలో కోడి మాంసం రేట్లు అధికంగా ఉంటాయి. వేసవిలో కోడి మాంసం ఉత్పత్తి తక్కువగా ఉండడంతో ధరలపై ప్రభావం చూపుతోందని వ్యాపారులు తెలిపారు. అయితే నైరుతి ఎంట్రీ ఇవ్వటంతో? ధరలు తగ్గే అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

# ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు గడువు పొడిగింపు

(మొదటిపేజీ తరువాయి)

రుజువు పత్రాలు సమర్పించాలి. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి. పేరు, పుట్టినతేదీ, చిరునామా వంటి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఉచితం గడువు ముగిశాక మునుపటిలాగే ఆధార్ కేంద్రాల్లో రూ.50 చెల్లించి అప్‌డేట్ చేసుకోవచ్చు.

## అప్‌డేట్ చేసుకోండిలా..

https://myaadhaar.uidai.gov.in వెబ్‌సైట్‌లో ఆధార్ నెంబర్ ద్వారా లాగిన్ కావాలి.

'ప్రొసీడ్ టు అప్‌డేట్ అడ్రస్' ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.

రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు ఓటీపీ వస్తుంది.

దాన్ని ఎంటర్ చేసిన తర్వాత 'డాక్యుమెంట్ అప్‌డేట్'పై క్లిక్ చేయాలి. అప్పటికే ఉన్న వివరాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. ఒకవేళ వీటిలో సవరణ ఉంటే చేసేయాలి. లేదా ఉన్న వివరాలను వెరిఫై చేసుకొని నెక్స్ట్‌పై క్లిక్ చేయాలి.

తర్వాత కనిపించే డ్రాప్‌డౌన్ లిస్ట్ నుంచి 'ప్రూఫ్ ఆఫ్ ఐడెంటిటీ, ప్రూఫ్ ఆఫ్ అడ్రస్' డాక్యుమెంట్లను ఎంచుకోవాలి.

ఆయా డాక్యుమెంట్ల స్కాన్డ్ కాపీలను అప్‌లోడ్ చేసి సబ్మిట్‌పై క్లిక్ చేయాలి.

14 అంకెల 'అప్‌డేట్ రిక్వెస్ట్ నెంబర్' వస్తుంది. దీని ద్వారా అప్‌డేట్ స్టేటస్ ఎక్కడి వరకు వచ్చిందో ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవచ్చు.

# 21 నుంచి మోడీ అమెరికా టూర్

(మొదటిపేజీ తరువాయి)

సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తారు. బిడెన్, యుఎస్ ప్రథమ మహిళ జిల్ బిడెన్ జూన్ 22 న వైట్ హౌస్‌లో ప్రధాని మోడీకి రాష్ట్ర విందును ఇవ్వనున్నారు.అమీ బెరా, మీడియాతో మాట్లాడుతూ, "ఈ సమయంలో ఇది ఒక ముఖ్యమైన సందర్భన అని తాను భావిస్తున్నాను. మీరు జూ-భారతదేశం సంబంధాలు వృద్ధి చెందుతున్నట్లు చూస్తున్నారు. స్పష్టంగా, ఆసియాలో, ఇతర ప్రాంతాలలో భౌగోళిక రాజకీయ సవాళ్లు ఉన్నాయి, ఆపై భారతదేశం ఎదుగుతున్న ఆర్థిక శక్తి కూడా.కాబట్టి జూ-భారత్ వాణిజ్య సంబంధాలపై పని చేయడానికి అవకాశం ఉందని నేను భావిస్తున్నాను. మేము సరఫరా గొలుసుల గురించి, మహమ్మారి నుండి బయటపడటం గురించి చాలా మాట్లాడుతున్నాము. రెండు దేశాలు ఎదగడానికి నిజమైన అవకాశం ఉందని నేను భావిస్తున్నాను కలిసి."రెండు దేశాల మధ్య రక్షణ భాగస్వామ్యానికి సంబంధించిన ప్రశ్నకు సమాధానంగా, యుఎస్ కాంగ్రెస్ సభ్యుడు మాట్లాడుతూ, ప్రధాని మోడీ యుఎస్ పర్యటన నుండి స్పష్టమైన విషయాలు బయటకు రావాలని, ప్రధాని మోడీ పర్యటనలో దీనిపై చర్చ జరిగే అవకాశం ఉందని అన్నారు.ఖచ్చితంగా ఈ సందర్భనలో కొన్ని స్పష్టమైన విషయాలు బయటకు రావాలి. వాటిలో రక్షణ రంగం ఒకటి అవుతుందని నేను భావిస్తున్నాను. ఇది హెలికాప్టర్ల సహ ఉత్పత్తి కాదా? ఇది మరింత సముద్ర భాగస్వామ్యమా? అవన్నీ మనం ఒక పని కోసం చేస్తున్న పనులు. చాలా కాలం," అమీ బెరా చెప్పారు. మనది ప్రపంచంలోనే అత్యంత పురాతన ప్రజాస్వామ్యం, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య సూత్రాల భాగస్వామ్య విలువలు, స్వేచ్ఛా మార్కెట్‌లు, అవకాశాలపై మనం కలిసి పని చేయాలి" అని ఆయన అన్నారు.దక్షిణ చైనా సముద్రంలో సముద్రంలో చైనా దూకుడు గురించి కూడా ఆయన మాట్లాడారు. దక్షిణ చైనా సముద్రంలో చైనా దూకుడు వల్ల ప్రజాస్వామ్యాలు ఏకతాటిపైకి రావాలని, భాగస్వామ్య విలువలను చూడాలని ఒత్తిడి తెస్తోందని ఆయన ఉద్ఘాటించారు.ఖచ్చితంగా, చైనా ఆసియాలో గణనను మార్చింది. దానిని మార్చడం యునైటెడ్ స్టేట్స్‌లో లేదు. కానీ చైనా, దాని దూకుడుతో దక్షిణ చైనా సముద్రం, భారతదేశం ఉత్తర నియంత్రణ రేఖలోని సముద్ర ప్రదేశంలో, నిజంగా ప్రజాస్వామ్యాలు, స్వేచ్ఛా-మార్కెట్ దేశాలు కలిసి ఆ భాగస్వామ్య విలువలను చూడాలని బలవంతం చేస్తున్నాయి. బలవంతం, కానీ చట్ట నియమం ద్వారా, పోటీ ద్వారా, అదంతా మంచి విషయం.ఈ నెల ప్రారంభంలో తన భారత పర్యటన సందర్భంగా, జూ రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, "బలవంతంగా సరిహద్దులను తిరిగి గీయాలని దేశాల జాతీయ సార్వభౌమత్వాన్ని కూడా బెదిరించే చైనా నుండి బెదిరింపు, బలవంతం ప్రపంచం చూస్తోందని అన్నారు.యుఎస్ కాంగ్రెస్ సభ్యుడు భారతదేశాన్ని అభివృద్ధి చెందుతున్న ఆర్థిక శక్తిగా అభివర్ణించారు. హిందూ మహాసముద్ర ప్రాంతం భౌగోళికంగా చాలా ముఖ్యమైనది. పట్టికలో భారతదేశం తన సముచిత స్థానాన్ని పొందగల సమయం ఇదేనని ఆయన అన్నారు. రాజకీయ వ్యవస్థలో భారతీయ అమెరికన్ల పాత్రను హైలైట్ చేస్తూ, యుఎస్‌లో గత కొన్నేళ్లుగా పరిస్థితి ఎలా మారిపోయింది, ప్రస్తుతం ఐదుగురు హౌస్ సభ్యులు ఉన్నారని, వైస్ ప్రెసిడెంట్ కూడా భారతీయ సంతతికి చెందినవారని అన్నారు.యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మేము స్వాగతిస్తున్నాం అని అన్నారు ఒహియో సెనేటర్ షెర్రోడ్ బ్రౌన్. ఒహియోలో బలమైన భారతీయ-అమెరికన్ కమ్యూనిటీ ఉంది. రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి మేము ఎదురుచూస్తున్నామని అన్నారు.అమెరికా పార్లమెంట్‌లో భారత ప్రధాని మాట్లాడటం గర్వించాల్సిన విషయం అని అన్నారు. ప్రధానమంత్రికి స్వాగతం పలుకుతున్నామన్నారు. ప్రధాని మోదీ ఇక్కడి రావడం ఓ చరిత్రగా నిలిచిపోతుందని అన్నా."వచ్చే వారం, యునైటెడ్ స్టేట్స్ ? భారతదేశం మధ్య ప్రాముఖ్యతను నొక్కిచెప్పే కాంగ్రెస్ సంయుక్త సమావేశంలో పిఎం మోడీ ప్రసంగించడం మాకు గౌరవంగా ఉంటుంది" అని సెనేటర్ సిండి హైడ్-స్మిత్ యుఎస్‌లో ప్రధాని పర్యటనపై చెప్పారు.

# ప్రొఫెసర్ హరగోపాల్‌పై..'ఉపా' కేసు దారుణం

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్న మహిళ రెజ్లర్లకు న్యాయం జరగడం లేదని, బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవడం లేదన్నారు. చిత్తశుద్ధి ఉంటే బీహార్‌లో జరిగే విపక్షాల సభకు సీఎంలు కేసీఆర్, జగన్‌తోపాటు టీడీపీ నేత చంద్రబాబు హాజరు కావాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని ఎందుకు ఆహ్వానించలేదంటూ కేంద్రాన్ని ఆయన ప్రశ్నించారు. అటు తెలంగాణ సచివాలయం ప్రారంభోత్సవానికి ఆహ్వానం రాలేదని గవర్నర్ అన్నారని, మరి పార్లమెంట్ ప్రారంభోత్సవానికి రాష్ట్రప్రతిని ఎందుకు పిలవలేదంటే గవర్నర్ దగ్గర సమాధానమూ లేదన్నారు. ఏదో జగన్ ప్రభుత్వంపై బీజేపీ మొక్కుబడిగా మాట్లాడుతోందని, మోదీ ప్రభుత్వానికి జగన్ కట్టుబానిసని, ఆయన్ను బీజేపీ ఎందుకు వదులుకుంటుందంటూ ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎవరితో వెళ్లాలనే దానిపై సీపీఐ ఇంకా నిర్ణయం తీసుకోలేదని నారాయణ తెలిపారు.

# మండుతున్న జూన్

(మొదటిపేజీ తరువాయి)



ప్రారంభంలో రికార్డు స్థాయిలో వేడిని చవిచూసిందని కోపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ సమంతా బర్గెస్ అన్నారు. వాతావరణ సంక్షోభం యొక్క మరింత తీవ్రమైన పరిణామాలను నివారించడానికి డిగ్రీ యొక్క ప్రతి ఒక్క భాగం ముఖ్యమైనదని అన్నారు. మే నెలలో రికార్డు స్థాయిలో వేడిగా ఉన్న మే కంటే 0.1 డిగ్రీల సెల్సియస్ తక్కువ ఉష్ణోగ్రతను నమోదు చేయడం ద్వారా.. ప్రపంచం జూన్ ఆరంభంలో అత్యంత వేడిగా నమోదైందని అన్నారు. జూన్ ప్రారంభంలో సగటు గ్లోబల్ ఉష్ణోగ్రతలు యూరోపియన్ యూనియన్ యొక్క వాతావరణ పర్యవేక్షణ యూనిట్ ఈ కాలానికి నమోదు చేయని అత్యంత వెచ్చగా ఉన్నాయని, ఇది మునుపటి రికార్డులను గణనీయమైన మార్జిన్‌తో అధిగమించిందని ప్రకటించారు. ఎల్‌నినో దృగ్విషయం కారణంగా భూగోళంలోని ఇతర ప్రాంతాలలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు యూరప్‌లో వచ్చే వేసవిలో అత్యంత వేడి వాతావరణం ఉండవచ్చని సూచిస్తున్నాయి. కరువులు పంటలను నాశనం చేయడం మరియు అడవి మంటల వ్యాప్తిని ప్రోత్సహిస్తున్నప్పుడు శీతలీకరణ అవసరాలు పెరగడం వలన .. వస్తువులు మరియు ఇంధన ధరలలో పెద్ద మార్పులను ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. జూన్‌లో 1.5అ థ్రెషోల్డ్‌ను అధిగమించడం ఇదే మొదటిసారి అయితే, రోజువారీ ప్రపంచ సగటు ఉష్ణోగ్రత పెరుగుదల స్థాయి కంటే ఎక్కువగా ఉండటం ఇదే మొదటిసారి కాదని కోపర్నికస్ చెప్పారు. దీని నమూనా జఐ, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ మరియు జూలోని శాస్త్రవేత్తల నుండి డేటాను మిళితం చేస్తుందని, దాని నెలవారీ మరియు కాలానుగుణ సూచనల కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉపగ్రహాలు, నౌకలు, విమానాలు మరియు వాతావరణ స్టేషన్ల నుండి బిలియన్ల కొద్దీ కొలతలను ఉపయోగిస్తుందని చెప్పారు.

# స్వంత నిధులతో గ్రామంలో పారిశుద్ధ్య పనులు

**తుగ్గలి**

మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామపంచాయతీ నందు స్వంత నిధులతో పారిశుద్ధ్య పనులను నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ చౌడప్ప తెలియజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులు లేకపోయినా స్వచ్ఛభారత్ కార్మికులకు కూలీలు అందజేసి శుక్రవారం రోజున గ్రామంలో పారిశుద్ధ పనులను నిర్వహించామని ఆయన తెలియజేశారు.గ్రామాలలో నివసిస్తున్న ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని,ఎటువంటి అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యగా సొంత నిధులతో గ్రామంలో పారిశుద్య పనులను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ చౌడప్ప తెలియజేశారు.పంచాయతీ నిధులు లేకపోయినా ఇప్పటికే గ్రామాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని ఆయన తెలియజేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామపంచాయతీ నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, సర్పంచ్ గౌరవ సలహాదారుడు ప్రతాప్ యాదవ్,రాజశేఖర్ నారాయణ, మద్దిలేటి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# కిడ్నాప్ కథ వెనుక...

**విశాఖపట్టణం :**

విశాఖలో వైసీపీ ఎంపీ భార్యాపిల్లల కిడ్నాప్ కలకలం రేపింది. ప్రముఖ ఆడిటర్, మాజీ స్మార్ట్ సిటి చైర్మన్ జీవీతో పాటు ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుమారుడు చందు, భార్య జ్యోతి కిడ్నాప్ అయ్యారు. ఈ విషయం క్షణాల్లో మీడియాలో వైరల్ అయ్యింది. రంగంలోకి దిగిన పోలీసులు క్షణాల్లో ఎంపీ భార్య, కుమారుడు, ఆడిటర్ ఆచూకీని కనుగొన్నారు. కిడ్నాపైన ముగ్గురూ క్షేమంగా ఉన్నారని ఎంపీ తెలిపారు. విశాఖ-ఏలూరు రోడ్డులో ఎంపీ భార్య, కుమారుడి ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. కిడ్నాపర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కిడ్నాప్‌నకు ముగ్గురు వ్యక్తులు పాల్పడినట్టు పోలీసులు చెబుతున్నారు. ఈ ముగ్గురిలో రౌడీషీటర్ హేమంత్ కీలకంగా వ్యవహరించినట్టు తెలిపారు. హేమంత్‌పై గతంలో పలు కిడ్నాప్ కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్ వీజారెడ్డిని హత్య చేసిన కేసులో హేమంత్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. కిడ్నాప్ అనంతరం రూ.50 కోట్లు డిమాండ్ చేసినట్టు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న ఎంవీవీ విషయం తెలియగానే హుటాహుటిన వైజాగ్‌కు బయలుదేరారు. ఇంట్రెస్టింగ్ విషయం ఏమిటంటే కిడ్నాపర్లలో ఒకరైన హేమంత్ కు నేర చిట్టా ఉంది. రియల్టర్ ను కిడ్నాప్ చేసిన కేసులో ఈ సంవత్సరం ఫిబ్రవరిలో హేమంత్ అరెస్ట్ చేశారు. వైసీపీ ఎంపీ, భార్య కిడ్నాప్ కేసులో కూడా మూలాలు రియల్ ఎస్టేట్ తగాదాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుమారుడి వివాహం ఇటీవలే జరిగింది తనకంటూ ప్రైవసీ కావాలనే ఉద్దేశంతో ఓ పెద్ద ఇల్లు నిర్మాణం చేపట్టి కుమారుడికి గిఫ్టుగా ఇచ్చాడు ఎంపీ. అనతి కాలంలోనే వ్యాపారంలో అగ్రస్థానంలో నిలిచిన ఆ పార్లమెంటు సభ్యుడు కుమారుడ్ని కిడ్నాప్ చేస్తే ఇంకేముంది మనం అడిగిందంతా ఇస్తారు ఇక మన సినిమా మారిపోతుందనుకున్నాడు కిడ్నాపర్ హేమంత్. కానీ చివరికి డామిట్ కథ అడ్డం తిరిగింది అనుకోవాల్సి వచ్చింది. ఎంపీ కుమారుడు .. విడిగా ఉంటున్నారని తెలుసుకున్న హేమంత్.. ఆలస్యం చేయకుండా గత కొద్ది రోజులుగా ఎంపీ కుమారుడు నివసిస్తున్న ప్రాంతంలో రెక్కీ నిర్వహించాడు. ఆ ఇంట్లో ఒక్కడే ఉంటున్నాడన్న విషయాన్ని తెలుసు కున్న కిడ్నాపర్ ముందుగా ఎంపీ కొడుకు కిడ్నాప్ చేసేందుకు సిద్ధం అయిపోయాడు ఈ కిడ్నాప్ లో పోలీసుల ఊహకందని విధంగా ఎవరినైతే కిడ్నాప్ చేశారా వారింట్లో పై 48 గంటలు కిడ్నాపర్ వాళ్లతో పాటు ఉన్నాడు. నిత్యం పర్యాటకులు అదే రోడ్లో తిరిగే అందమైన సముద్రానికి అతి దగ్గరలో ఎంపీ కుమారుడు శరత్ ఇల్లు ఉంది. ఇంట్లో శరత్ ఒక్కడే ఉన్నాడని గ్రహించిన కిడ్నా పర్లు మంగళవారం ఉదయమే ఆ ఇంట్లోకి ప్రవేశించారు. శరత్ ని తన ఆధీనంలోకి తీసుకున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా ఫోన్లలో ఇతరులకు అందుబాటులో ఉండేలా చూశారు. ఒక్కడినే కిడ్నాప్ చేస్తే మనము డిమాండ్ చేసిన డబ్బు ఎంపీ ఇవ్వడేమో అనే అనుమానం తో ఎంపీ భార్య జ్యోతిని కూడా కిడ్నాప్ చేసేందుకు మరో ఎత్తుగడ వేశాడు. ఎంతో చాకచక్యంగా కొడుకుతోనే తల్లిని అదే ఇంట్లోకి పిలిపించుకున్నాడు. తల్లి జ్యోతి ఇంట్లోకి ప్రవేశించిన తర్వాత ఆమెను కూడా నిర్బంధించారు. ఆమెకి వస్తున్న ఫోన్లు కూడా మాట్లాడించే అవకాశాన్ని కల్పించారు ఎ వరికీ అనుమానం రాకుండా గత రెండు రోజులుగా ఎప్పుడు మాదిరిగానే ఎంపీ ఎంవీవి సత్యనారాయణ కొడుకు శరత్, భార్య జ్యోతి తో ఫోన్లు మాట్లాడుతూనే ఉన్నారు . అయితే బుధవారం జీవికి ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో ఎంపీ సత్యనారాయణకు అనుమానం వచ్చింది. కనీసం తర్వాత అయినా రిప్లై ఇస్తారు కదా ఇవ్వలేదు ఏంటి అని ఆలోచనలో పడ్డ ఎంవివి సత్య నారాయణ అదే తడువుగా పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఎంపీ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు జీవి ఫోన్ ట్రాక్ చేశారు అప్పటికే భీమిలి మండలంలో ఉన్నట్లు కనుక్కున్నారు. ఇక సిపి త్రివిక్రవర్మ ఆదేశాలతో ముగ్గురు డిసిపిలు 15 టీములుగా విశాఖలో జల్లెడ పట్టారు. వారు పయనిస్తున్న కారును వెంబడించి ఛేజ్ చేసి పట్టుకున్నారు. ఎంవివి భార్య కొడుకును జీవిని సురక్షితంగా విశాఖ తీసు కొచ్చారు . వీరితో పాటు నిందితులను కూడా విశాఖ కమిషనరేట్ కు తరలించారు . కిడ్నాపర్లు ఎంవివి సత్యనారాయణ కుమారుడు శరత్ కు ఆడిటర్ గన్నమనేని వెంకటేశ్వర రావు పై చేయి చేసుకున్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీ ఎంపీ కుటుంబానికే రక్షణ లేకుంటే సామాన్యులకు రక్షణ ఎక్కడ అని పలువురు చర్చించుకుంటున్నారు. తొలుత కిడ్నాప్ వ్యవహారం రహస్యంగా ఉంచిన పోలీసులు కిడ్నాప్ వార్త వైరల్ అవడంతో సినిమాల్లో పోలీసులు లేట్ గా ఎంట్రీ ఇచ్చినట్టు ఉంది విశాఖ కిడ్నాప్ వ్యవహారం.

# ధర్మానలోనూ... నిరాశేనా

**శ్రీకాకుళం :**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిలో వైనాట్ 175 ధీమా పూర్తిగా అడుగంటిపోయింది. అయినా బింకంగా ఈ తొమ్మిది నెలలూ కష్టపడి పని చేద్దాం.. విజయం మనదే అని పార్టీ నేతలకు, క్యాడర్ కు చెప్పుకుంటూ వస్తున్నారు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే పని చేయండంటూ వారిని బతిమలాడుకుంటున్నారు. అయితే ఆయన కేబినెట్ లో మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలూ, నాయకుల మాటలు మాత్రం పార్టీ పరాజయం ఇప్పటికే ఖరారైపోయిందన్నట్లు మాట్లాడుతున్నారు. తాజాగా రాష్ట్ర స్టాంప్లు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి ధర్మన ప్రసాదరావు శ్రీకాకుళం లో చేసిన వ్యాఖ్యలు పార్టీ పరువును నిలువుగా గంగలో ముంచేశాయి. ఇంతకీ ఆయనేమన్నారంటే గత నాలుగేళ్లుగా వైసీపీ కార్యకర్తలు ఆర్థికంగా బాగా చితికిపోయారు జగన్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి పార్టీ కార్యక్రమాల కోసం.. స్థానిక నేతలు, కార్యకర్తలు సొంత సొమ్ము ఖర్చు చేస్తూ వచ్చారు. ప్రభుత్వం కానీ, పార్టీ కానీ వారిని కనీసం పట్టించుకోలేదని ధర్మాన ప్రసాదరావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడి నుంచో వస్తున్న నగదుతో స్థానికంగా సమావేశాలు పెట్టడం లేదని.. కార్యకర్తల చేతి చమురు వదుల్చుకుని కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. మరోవైపు గత మార్చిలో శ్రీకాకుళంలో వైఎస్ఆర్ ఆసరా పథకం కింద నిధుల పంపిణీ కార్యక్రమంలో ఇదే ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ.. మగాళ్లు పోరంబోకులని.. తినేసి వెళ్లిపోతారని, ఇంటిని నడిపేది ఇల్లాలేనని.. అందుకే ఆమె పేరుతో ప్రభుత్వం పథకాలు అందిస్తోందని చెప్పారు. ఇటీవల కాలంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు ఏం మాట్లాడినా వార్తల్లో నిలుస్తున్నారు. ఎందుకంటే ఆయన మాటలు పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టేలా ఉంటున్నాయి. అయితే ధర్మాన లాంటి సీనియర్ రాజకీయ నాయకుడు ఏదో యథాలాపంగా, నోరు జారీ పార్టీకి నష్టం చేసేలా మాట్లడడమేమిటన్న ఆశ్చర్యం పార్టీ వర్గాల్లో వ్యక్తమౌతోంది. అదే సమయంలో వారిలో తనలో పార్టీ పట్ల, పార్టీ అధినేత పట్ల పేరుకున్న అసంతృప్తిని ఈ విధంగా వెళ్లగక్కుతున్నారా అన్న అనుమానాలూ వ్యక్తమౌతున్నాయి. అదీ కాక తన రాజకీయ వారసుడిగా తనయుడు మనోహర నాయుడికి పార్టీ టికెట్ కోసం ధర్మాన చేసిన విజ్ఞప్తిని సీఎం, పార్టీ అధినేత జగన్ నిరాకరించడం వల్లే ధర్మాన ప్రసాదరావు పార్టీకి చేటు కలిగేలా వ్యాఖ్యలు చేస్తున్నారన్న సందేహమూ వైసీపీ శ్రేణుల్లో వ్యక్తమౌతోంది

# టీ కాంగ్రెస్ లో షర్మిల తుఫాను

**హైదరాబాద్ :**

తెలంగాణ రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. కొత్త ఎత్తులు, కొత్త పొత్తులు తెరపై కొస్తున్నాయి. సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా కర్ణాటక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయంతో లెక్కలు మారిపోయాయి. అంత వరకు తెలంగాణ రాజకీయాల్లో మూడవ స్థానంలో ఉందని అనుకున్న హస్తం పార్టీని విశ్లేషకులు పై మెట్టుకు తీసుకుపోయారు. బీజేపీని మూడవ స్థానంలోకి నెట్టేశారు. అదే సమయంలో బీజేపీలో అంతవరకు కొంత గుంభనంగా ఉన్న అంతర్గత విభేదాలు, ఒక్కసారిగా భగ్గుమన్నాయి. అలకలు,లుకలుకలు బయట కొచ్చాయి. అన్నిటికంటే ముఖ్యంగా పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మధ్య పార్టీ నేతలు గీతలు గీసుకున్నారు. రెండుగా విడిపోయారు. రహస్య భేటీలు, నాయకుల ఢిల్లీ యత్రాలతో మీడియా కథనాలు, మేథావుల విశ్లేషణలతో బీజేపీ ఇమేజ్ డ్యామేజైంది. దీనికి తోడు గత నాలుగైదు నెలలకు పైగా, ఇటా అటా అని ఊగిసలడుతున్న బీఆర్ఎస్ బహిష్కృత నాయకులు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి శ్రీనివాస రావు చివరకు హస్తంతో చేతులు కలిపేందుకు సిద్దమవడంతో కాంగ్రెస్ పార్టీ ఇమేజ్ ఇంకొంత పెరిగింది. బండిని మార్చేది లేదని బీజేపీ నేతలు స్పష్టం చేసినా రాష్ట్రకార్యవర్గాన్ని విస్తరించినా, ఫలితం కనిపించడం లేదు. అయితే కర్ణాటక విజయంతో మంచి ఊపు మీదున్న కాంగ్రెస్ పార్టీలో అంతా బాగుందా? విభేదాలు తొలిగి పోయాయా? అంటే లేదనే సమాధానమే వస్తోంది. నిజానికి, కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం కనిపిస్తున్న ప్రశాంతత తుపాను ముందు ప్రశాంతత మాత్రమే, అనే మాటలు వినిపిస్తున్నాయి. కర్ణాటక ఫలితాలు తెలంగాణ కాంగ్రెస్ లో జోష్ ను పెంచాయి కానీ అదే సమయంలో తెలంగాణ పార్టీ వ్యవహారాల్లో కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు, ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రమేయం పెరగడం టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వర్గాన్ని ఆందోళనకు గురిచేస్తోందని అంటున్నారు. ముఖ్యంగా వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు దివంగత కాంగ్రెస్ నాయకుడు వైఎస్సార్ కుమార్తె వైఎస్ షర్మిల తమ పార్టీని ని కాంగ్రెస్ లో విలీనం చేస్తున్నారని వస్తున్న వార్తలు పార్టీలో దుమారం రేపుతున్నాయి. నిజానికి కర్ణాటక ఎన్నికలకు ముందు బీజేపీలో కనిపించిన ప్రశాంతతే ఇప్పుడు కాంగ్రెస్ లో కనిపిస్తోందని అంటున్నారు. షర్మిల విషయంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వ్యక్తం చేసిన అభ్యంతరం పార్టీలో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కాగా కర్ణాటక ఫలితాలు వెలువడిన వెంటంటే షర్మిల బెంగుళూరు వెళ్లారు. డీకే శివకుమార్ ను కలిసి అభినందనలు తెలిపారు. అలాగే అది జరిగిన వారం పదిరోజుల వ్యవధిలో ఆమె మరో మారు బెంగుళూరు వెళ్లి డీకే శివకుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇక అక్కడి నుంచి షర్మిల వైఎస్సార్ ? టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తున్నారని టీపీసీసీ పగ్గాలు చేపట్టనున్నారనే ప్రచారం మొదలైంది. అయితే ఆమె ఆ వార్తలను ఖండిచారు. అయినా షర్మిల విషయంలో కాంగ్రెస్ పార్టీలో గందరగోళం కొనసాగుతూనే వుంది. ఆమెను పార్టీలోకి ఆహ్వానించే విషయంలో అభిప్రాయ బేధాలు భగ్గుమంటున్నాయి. వైఎస్సార్ తో కలిసి పనిచేసిన సీనియర్ నాయకులు షర్మిలకు స్వాగతం పలుకుతున్నారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరితే స్వాగతిస్తామని టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ప్రకటించారు. మరోవైపు డీకే శివకుమార్ ద్వారా రేవంత్ రెడ్డికి చెక్ పెట్టేందుకు షర్మిలను అస్త్రంగా ప్రయోగిస్తున్నారని రేవంత్ రెడ్డి వర్గం ఆరోపిస్తోంది. రేవంత్ రెడ్డి, తాజాగా తాను పీసీసీ అధ్యక్షునిగా ఉన్నంతవరకు తెలంగాణలో షర్మిల రాజకీయాలు సాగనీయనని తేల్చి చెప్పారు. ఒక విధంగా శపథమే చేశారు. ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నదే ఆంధ్ర పాలన నుంచి విముక్తి కోసం. ఇప్పుడు రాష్ట విభజనకు వ్యతిరేకంగా పనిచేసిన ఆంధ్ర పాలకులను ఎలా పార్టీలో చేర్చుకుంటాం అని ప్రశ్నిస్తున్నారు. ఏపీకి చెందిన షర్మిల వచ్చి తెలంగాణలో నాయకత్వం వహిస్తానంటే ఎలా ఊరుకుంటామంటూ నిప్పులు చెరిగారు. షర్మిల ఏపీ కాంగ్రెస్‌కి పని చేస్తే స్వాగతిస్తానంటూ హితవు పలికారు. షర్మిల ఏపీసీసీ చీఫ్‌గా పని చేస్తే.. సహచర పీసీసీ అధ్యక్షునిగా వెళ్లి ఆమెను మర్యాదపూర్వకంగా కలుస్తానని చెప్పుకొచ్చారు. అంతే కానీ.. తెలంగాణలో ఆమె నాయకత్వంలో పనిచేసేది లేదని కుండబద్దలు కొట్టేశారు. తాను కాంగ్రెస్ లో ఉన్నంత వరకు షర్మిల నాయకత్వం తెలంగాణలో రానివ్వనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అదలా ఉంటే రాహుల్ గాంధీ, ప్రధానంగా 2024 లోక్ సభ ఎన్నికలపై దృష్టిని కేద్రీకరించినందున, ఈ సవత్సరం చివర్లో తెలంగాణ సహా జరిగే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల బాధ్యతలను కాంగ్రెస్ అధిష్టానం ప్రియాంకా వాద్రా అప్పగించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఆమె ఇప్పటికే మధ్య ప్రదేశ్ లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. త్వరలో తెలంగాణలోనూ ప్రియాంక పర్యటించనున్నారు. ముఖ్యంగా జూపల్లి, పొంగులేటి సహా మరికొందరు ముఖ్య నాయకుల చేరికలు ఆమె సమక్షంలో అదీ కూడా నల్గొండ వేదికగా జరగనున్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీతో ఉన్న సన్నిహిత సంబంధాలతో ఇంతకాలం సీనియర్ నాయకులపై పైచేయి, సాధిస్తూ వచ్చిన రేవంత్ రెడ్డిపై ఇక సీనియర్ నాయకులు పైచేయి సాధించే అవకాశం లేక పోలేదని అంటునారు. అందుకే రేవంత్ రెడ్డి తాను పీసీసీ చీఫ్ గా ఉన్నంత వరకు షర్మిలను గాంధీ భవన్ మెట్లు ఎక్కనీయనని శపథం చేశారని అంటున్నారు.

# విశాఖలో జీవన పరిస్థితులు

**విశాఖపట్టణం:**

వైసీపీ పాలనలో విశాఖ అభివృద్ధి శూన్యమని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎం.భరత్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విశాఖ పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో పర్యటిస్తామన్నారు. విశాఖలో జీవన పరిస్థితులు దారుణంగా ఉన్నాయని చెప్పారు. డ్రైనేజీ గోడలు కూలిపోయి ఏళ్లు గడుస్తున్నా నిర్మాణాలు లేవన్నారు. కాలుష్యం ఒక ప్రధాన సమస్యగా ఉందని, దోమల బెడద కూడా విపరీతంగా ఉందని తెలిపారు. పేదలకు మేలు చేయాలనుకుంటే టిడ్కో ఇళ్లు ఇప్పటికీ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇచ్చిన పథకాలతో సంతోషంగా ఉన్నామని ఏ ఒక్కరూ చెప్పడంలేదన్నారు. ప్రతి వార్డులో పథకాలు ఆగిపోయాయన్న అంశాలే తమ దృష్టికి వచ్చాయన్నారు. హైదరాబాద్‌తో పోటీ పడాల్సిన నగరం నానాటికీ దిగజారిపోతోందని భరత్ ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గండి బాబ్జి మాట్లాడుతూ ఆరు వారాల పాటు మీ కోసం మీ భరత్ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ప్రజల కష్టాలు సమస్యలు స్వయంగా తెలుసుకున్నామని చెప్పారు. పోర్టు ప్రదేశంలో బల్క్ కార్గో బహిరంగంగా విడిచి పెడుతున్నారని అన్నారు. దీని వల్ల కాలుష్య సమస్య తీవ్రంగా ఉందని, దానికి ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ చేశారు. పాతనగరంలో డ్రైనేజీ సమస్య ఉందని, తాగునీటి పైప్ లైన్లు దెబ్బతినడంతో చాలా ప్రాంతాల్లో కలుషిత నీటి సమస్య ఉందన్నారు. 33 వార్డు వెంకటేశ్వర మెట్టలో భూములపై దేవాదాయ శాఖ విభాగం వేధింపులు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. జగదాంబ , పూర్ణ మార్కెట్ కూడళ్లలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు కావాలని స్థానికులు చెప్పినట్లు తెలిపారు. పాతనగరం వాసులకు సబ్బవరం, పైడివాడ, అగ్రహారం గ్రామాల్లో గృహాలు ఎందుకు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఆత్రేయపురం పూత రేకులకు అంతర్జాతయ భౌగోళిక గుర్తింపు

**విశాఖపట్టణం :**



ఆత్రేయపురం పూత రేకులకు అంతర్జాతయ భౌగోళిక గుర్తింపు లభించింది. ఆత్రేయపురంలో తయారయ్యే పూతరేకులను జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ రిజిస్ట్రీలో నమోదు చేశారు. ఆత్రేయపురం పూతరేకులకు భౌగోళిక గుర్తింపు లభించింది. నోరూరించే వంటకానికి ఆత్రేయపురం గ్రామం ఎప్పటి నుంచో ప్రసిద్ధి చెందింది. కేంద్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ రిజిస్ట్రీలో ఆత్రేయపురం పూతరేకులు నమోదయ్యాయి. భౌగోళిక గుర్తింపు కోసం డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురానికి చెందిన సర్ ఆర్థర్ కాటన్ పూతరేకుల సహకార సంఘం దరఖాస్తు చేసింది. దీనికి స్పందించిన కేంద్ర విభాగం ఫిబ్రవరి 13న విడుదల చేసిన జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ (జీఐ) జర్నల్‌లో ఆత్రేయపురం పూతరేకుల గుర్తింపుపై ప్రకటన ఇచ్చింది. అభ్యంతరాల స్వీకరణకు ఇచ్చిన గడువు ఈనెల 13వ తేదీ అర్ధరాత్రితో ముగిసింది. ఇప్పటి వరకు ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో భౌగోళిక గుర్తింపు వచ్చినట్లయిందని సర్ ఆర్థర్ కాటన్ పూతరేకుల సహకార సంఘం వివరించింది. ఆత్రేయపురం పూతరేకులకు అంతర్జాతీయంగా గుర్తింపు లభించినట్లయింది. రుచికరమైన తీపి వంటకం ఈ ప్రాంతం నుంచి ఇతరదేశాలకు కూడా ఎగుమతి అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో నోరూరించి వంటకానికి పెద్ద సంఖ్యలోనే అభిమానులు ఉన్నారు. పెళ్లిళ్లు, శుభకార్యాల్లో విరివిగా వినియోగించే ఆత్రేయపురం పూతరేకులకు జాతీయ స్థాయిలో జిఐ గుర్తింపు రావడం గర్వించాల్సిన విషయమేనని తయారీదారులు చెబుతున్నారు.

# జూన్ 22 నుంచి బోనాల పండుగ

## ముస్తాబవుతున్న హైదరాబాద్..

**హైదరాబాద్ :**

తెలంగాణలో చారిత్రక ప్రసిద్ధిగాంచిన ఉత్సవం లష్కర్ బోనాల జాతర. ప్రతీయేటా ఆషాడమాసంలో అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ ప్రజలు పండగ చేస్తుంటారు. ముఖ్యంగా సికింద్రాబాద్, హైదరాబాద్ జంట నగరాల్లో బోనాల పండుగ చాలా ఘనంగా జరుపుకుంటారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాల పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సం బోనాల పండుగకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ యేడు ఆషాడమాస బోనాలకు హైదరాబాద్ మహానగరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. నగరంలోని ప్రధాన అమ్మవారి ఆలయాలను సమీక్షించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఏర్పాట్లపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. జూన్ 19 నుంచి 21 వరకు బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవం జరుగనుంది. అనంతరం 22వ తేదీ నుంచి జులై 20 వరకు భాగ్యనగరంలో ఆషాడమాస బోనాల ఉత్సవాలు జరుగనున్నాయి. ఈనెల 22న గోల్కొండ జగదాంబిక అమ్మవారికి రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో తొలిబోనం సమర్పించనున్నారు. జులై 9న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి జాతర, జూలై 10న రంగం కార్యక్రమం ఉంటుంది. జులై 16న లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారికి బోనాలు జరుగనున్నాయి. జులై 20న చివరి బోనంతో నగరంలో బోనాల ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ పండుగకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్ల నిధులు విడుదల చేసిన సంగతి తెలిసిందే.

## భార్యను నాటు తుపాకితో కాల్చిన భర్త

**భద్రాద్రి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం బొజ్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని పుల్లాడుతండా గ్రామంలో లావుడ్యా సమ తన భార్య శాంతి పై నాటు తుపాకీతో కాల్పులు జరిపాడు. భార్య శాంతి దుకాణం కి పోయి ఇంటికి వస్తుండగా వీపు వెనుక భాగం నుండి భర్త నాటు తుపాకీ తో కాల్పులు జరపడంతో ఆమె తీవ్రవగా గాయపడింది. భార్యాభర్తలు ఇద్దరూ తరచూ గొడవలు పడుతుంటారని సమాచారం. విషయం తెలుసుకుని సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, క్షతగాత్రురాలిని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జూలూరుపాడు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. భర్త పరారీలో ఉన్నాడు.

## ఏబీవీపీ నేతలపై దాడి

**హైదరాబాద్**

హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 1 కాకతీయ కాలనీ లో ఉస్మానియా యూనివర్సిటీ స్థలంలో రాత్రిపూట అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలని అడ్డు కోవడానికి వెళ్లిన ఏబీవీపీ కార్యకర్తలపై దుండగులు దాడి చేసారు. ఘటనలో పలువురు కార్యకర్తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్సీ రెండవ సంత్సరం చదువుతున్న ఏబీవీపీ కార్యకర్త వికాస్ కి తీవ్ర గాయాలయ్యాయి. అతని పరిస్థితి విషమించడంతో చికిత్స నిమిత్తం వారిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఏబీవిపీ నాయకులు యూనివర్సిటీ అధికారులపై నిప్పులు చెరిగారు. యూనివర్సిటీ సెక్యూరిటీ, యూనివర్సిటీ వీసి,రిజిస్టర్ విలువైన యూనివర్సిటీ స్థలాలను ఆక్రమించుకొని పోతుంటే చోద్యం చూస్తున్నారని ఎద్దేవా చేశారు.పోలీసులు, యూనివర్సిటీ అధికారులు అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారని వారు ఆరోపించారు.

## సీఎం పర్యటనలో మహిళల నిరసన

**గుడివాడ**

గుడివాడ పర్యటనలో సీఎం జగన్మోహన్ రెడ్డికి నిరసన సెగ తగిలింది. సీఎం హెలిపాడ్ లో దిగుతుండగా గో బ్యాక్ సైకో సీఎం అంటూ మహిళలు నల్ల బెలూన్లు వదిలారు. సీఎం పర్యటన నేపథ్యంలో ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల నేతలను పోలీసులు ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వలయాన్ని చేధించుకుని మహిళలు టిడ్కో ప్రాంగణంలోని హెలిపాడ్ వద్ద మహిళల నిరసన కు దిగారు.తొలగించిన 1600 మంది టిడ్కో లబ్ధిదారులకు సీఎం జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి. మౌలిక వసతులు లేకుండా సీఎం ప్రారంభించిన ఇళ్లలో ఎలా నివాసం ఉంటారని మహిళలు ప్రశ్నించారు.

## శ్రీ మఠంలో మంత్రి ఉష శ్రీ చరణ్

**మంత్రాలయం**

కర్నూలు జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీ చరణ్ దంపలులు వచ్చారు.వీరికి శ్రీ మఠం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మంత్రి వీరు ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకోని మంగళహారతులు ఇచ్చారు అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందవాన్నన్ని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు.. అనంతరం వీరికి శ్రీ మఠం దివాన్ శేషవస్త్రాలు ఫల మంత్రక్షితలు పరిమళ ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు.

## టీడ్కో లబ్ధిదారులకు ఇల్లు కేటాయించాలి



**విజయవాడ**

సిపిఐ చలో గుడివాడ ను పోలీసులు అడ్డుకున్నారు. సిపిఐ నాయకులను జి. కోటేశ్వరరావు,దోనేపూడి శంకర్, నక్క వీరభద్రరావు , బుట్టిరాయప్ప ,కె.వి భాస్కరరావు ,తాడి పైడయ్య, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, డి.వి రమణబాబు, కొట్టు రమణారావు, తునం వీరయ్య, దుగ్గిరాల సీతారామమ్మ,ఏఐవైఎఫ్ నాయకులు లంక గోవిందరాజులు,లంకే సాయి, మహిళా సమాఖ్య నాయకులు పి. రాణి, దుర్గాసి రమణమ్మ, చింతాడ పార్వతి, అరెస్టు చేసి కృష్ణ లంక పోలిస్ స్టేషన్ కి తరలించారు. .

## తల్లీబిడ్డలు ఆత్మహత్య

**తిరుపతి**

శ్రీకాళహస్తి పట్టణ శివారులోని ఈదులగుంట కాలనీలో దారుణం. ఇద్దరు మగబిడ్డలకు ఉరివేసి ఆ తర్వాత తల్లి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. విషయాన్ని స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం స్థానికంగా ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించార. . చికిత్స పొందుతూ తల్లి శివమ్మ(26), కుమారులు లోహితేశ్వర్(3), దేవ(9 నెలలు) మృతి. కుటుంబ వివాదాలే ఆత్మహత్యకు దారితీసినట్లు చెబుతుండగా అనుమానంతో భర్త శివయ్య(30)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు

# ముందస్తు... అడుగులు

**విజయవాడ :**

తెలంగాణతో పాటు ముందస్తు ఎన్నికలు ఏపీకి కూడా జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ రాజకీయ పార్టీలు గట్టిగా నమ్ముతున్నాయి. దానికి తగ్గట్లుగానే సన్నాహాలు చేసుకుంటున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికలకు అక్టోబర్‌లో షెడ్యూల్ .. డిసెంబర్ మొదటి వారంలో పోలింగ్ ఉండే అవకాశం ఉంది. ఏపీ కూడా కలిస్తే ఆరో రాష్ట్రం అవుతుంది. లేకపోతే పార్లమెంట్ ఎన్నికలతో పాటు మార్చిల మార్చిలో ఎన్నికలు జరుగుతాయి. సీఎం జగన్ పార్లమెంట్ తో పాటు ఎన్నికలు జరగితే తన పథకాల అజెండాగా ఓట్లు అడగలేమని.. అప్పటు టాపిక్ మారిపోతుందన్న ఉద్దేశంలో ఉన్నారని చెబుతున్నారు. అందుకే అసెంబ్లీకి ప్రత్యేకంగా ఎన్నికలు జరగాలని.. అందు కోసం ఐదారు నెలల ముందు అయినా పర్వాలేదనుకుంటున్నారని చెబుతున్నారు. సీఎం జగన్ తాను మంచి చేస్తేనే ఓట్లు వేయమని ప్రజల్ని అడుగుతున్నారు. ఐదేళ్లలో ప్రతీ ఇంటికి లబ్ది చేకూర్చానని చెబుతున్నారు. కొత్తగా ప్రకటించే పథకాలు ఏమీ ఉండవని.. మేనిఫెస్టోలో ఏమైనా కొత్తగా చెబుతారేమో తెలియదు కానీ..ఎన్నికలకు ముందు ఎలాంటి జనాకర్షక పథకాలు ఉండవని ఇప్పటికే ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. కానీ ప్రస్తుతం అమలవుతున్న పథకాలు తమకు అందడం లేదని ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తగ్గించడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించారు. జగనన్న సురక్షా ద్వారా కొత్తగా పథకాల లబ్దిదారులను ఎంపిక చేయనున్నారు. రాలేదనుకున్న వారికి ఇస్తారు. ఇలా అసంతృప్తిని పూర్తిగా తగ్గించుకునే ప్రణాళికలన్నీ.. సెప్టెంబర్ లోపు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నారు. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలు పెద్దగా లేవు. ఆర్థిక లోటు భర్తీ కింద రూ. పది వేల కోట్లకుపైగానే కేంద్రం ఇచ్చింది. రూ. 30వేల కోట్లకుపైగా రుణ పరిమితి లభించింది. ఇప్పటి వరకూ రూ. ఇరవై వేల కోట్ల వరకూ రుణాలు తీసుకున్నారు.ఈ రుణాలతో కీలకమైన రైతు భ రోసా పథకానికి బటన్ నొక్కారు. నెలాఖరులో అమ్మఒడికి కూడా బటన్ నొక్కుతారు. ఆ తర్వాత పథకాలకు వేల కోట్లు అవసరం లేదు. అందుకే.. వీలైనంత వరకూ పార్టీ క్యాడర్ పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించేసి.. ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో ఉన్నారు. ఇప్పుడు తీసుకుంటున్న విధంగానే తీసుకుంటే అప్పుల పరిమితి ముగి?పోతే ఆ తర్వాత నిధుల కోసం వెదుక్కోవాల్సి వస్తుంది. వచ్చే మార్చి నాటికి అవి చాలా ఎక్కువ అవుతాయి. ఆ సమయంలో ఎన్నికలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందనేది వైఎస్ఆర్సీపీ వ్యూహకర్తల అంచనాగా చెబుతున్నారు. ఇప్పటికే ఉద్యోగులకు వారికి ఇవ్వాల్సిన హామీలను ఇచ్చి చల్ల బరిచారు. వారు సంతృప్తి చెందారా లేదా అన్న సంగతి పక్కన పెడితే... ఉద్యోగ సంఘాల నేతలు మత్రం జగన్ ను పొగిడారు. వారికి ఇచ్చిన హామీలను అరవై రోజుల్లో అమలు చేస్తామన్నారు. అంటే.. ముందస్తు కోసం అసెంబ్లీని రద్దు చేసే సమయం అని కొంత మంది విశ్లేషిస్తున్నారు. తమపై ఏ వర్గానికి ఇక అసంతృప్తి ఉందో చూసి..ఆయా వర్గాలను సంతృప్తి పరిచే ప్రయత్నాలు ఇప్పటికే చేస్తున్నారని అంటున్నారు. ఈ లెక్క ప్రకారం చూసినా సీఎం జగన్ ముందస్తు కోసమేనని భావిస్తున్నారు. .

# మారిన జనసేనాని స్వరం

**కాకినాడ :**

పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ఆసక్తికరంగానే ప్రారంభమైంది. ఇంతకు ముందెన్నడూ లేని విధంగా పవన్ ప్రసంగంలో ఆశావహ దృక్పథం కనిపింది. గతంలో రణస్థలం, మచిలీపట్నం సభల్లో వైకాపాను ఓడించడమే తన లక్ష్యమని ప్రకటించారు. దీనికోసం ఎవరితోనైనా పొత్తు పెట్టుకుంటామని చెప్పారు. తనకు ఒంటరిగా పోటీ చేసే సత్తా లేదని చాలాసార్లు ప్రకటించారు. బుధవారం కత్తిపూడిలో జరిగిన బహిరంగ సభలో పొత్తుల గురించి జనసేనాని నామమాత్రంగా కూడా ప్రస్తావించలేదు. పైపెచ్చు ఇన్నాళ్లూ భాగస్వామిగా చెప్పుకున్న బీజేపీపై విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి ఇటీవల విడుదల చేసిన నిధుల వెనుక వైకాపా, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం ఉందేమోననే సందేహాన్ని పవన్ వ్యక్తం చేశారు. అన్నీ కలిసొస్తే తాను ముఖ్యమంత్రి కావచ్చని అభిమానుల కేరింతల మధ్య ప్రకటించారు. పనిలో పనిగా షణ్ముఖ వ్యూహం అంటూ తన మ్యానిఫెస్టోని కూడా ప్రకటించారు. మహానాడు సందర్భంగా తెలుగుదేశం అధినేత చంద్రబాబు పలు హామీలు గుప్పించారు. కత్తిపూడి సభలో జనసేనాని కూడా ఎన్నికల మ్యానిఫెస్టోని ప్రస్తావించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన కూటమి అధికారంలోకి వస్తే రెండు పార్టీల మ్యానిఫెస్టోలు అమలు చేయాలి. జగన్ ప్రతీసారి చంద్రబాబు విశ్వసనీయతను ప్రశ్నిస్తుంటారు. హామీల అమలులో ఏ మాత్రం తడబడినా జగన్‌కు అతిపెద్ద అస్త్రం అందించినట్లవుతుంది. ప్రత్యర్థి బలహీనతతో ఆడుకోవడం, దానిని ప్రజల మెదళ్లలోకి ఎక్కించడం జగన్ పెద్ద బలం. వైసీపీ ఎంపీ 'నేను విడిగా వస్తానో, కలిసి వస్తానో ఇంకా డిసైడ్ చేయలే. తర్వాత చెప్తా' అని కత్తిపూడి సభలో పవన్ పేర్కొన్నారు. 'అసెంబ్లీలో అడుగుపెట్టి తీరుతా' అన్నారు. అంటే ఆయన లక్ష్యం అసెంబ్లీలో అడుగు పెట్టడమా? స్వయంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమా? విడిగా పోటీ చేసి ఓ నలభై, యాభై సీట్లు తెచ్చుకుని, తానే స్వయంగా ముఖ్యమంత్రి కావాలనుకుంటున్నారా? లేదా కింగ్ మేకర్‌గా అవతరించాలనుకుంటున్నారా? లేదంటే ప్రత్యర్థులు ఆరోపిస్తున్నట్లు ఇది చంద్రబాబు స్క్రిప్ట్‌లో భాగమా? లోకేష్ పాదయాత్ర రాయలసీమను దాటేవరకూ పవన్ వారాహిని బయటకు తీయలేదని ఆరోపిస్తున్నారు ఇదంతా తెదేపా వ్యూహమని వైకాపా నేతలు ఆరోపిస్తున్నారు.. ప్రాంతాల వారీగా, కులాల వారీగా ఓట్లను సమీకృతం చేయడమే తెలుగుదేశం లక్ష్యమని తేల్చి చెబుతున్నారు.. కేఏ పాల్ ఈ ఆరోపణలకు తగ్గట్లుగానే పవన్ కత్తిపూడి సభలో కాపుల గురించి ప్రస్తావించారు. 'కాపులను బీసీల్లో చేర్చలేమని చెప్పిన ముఖ్యమంత్రి మనకు అవసరమా' అంటూ ప్రశ్నించారు. అన్ని పదవులూ ఒకే సామాజిక వర్గానికి కట్టబెడుతున్నారని పరోక్షంగా రెడ్లను విమర్శించారు. లోకేష్ రాయలసీమలో రెడ్లను ప్రసన్నం చేసుకోడానికి తంటాలు పడుతుంటే, పవన్ ఆ సామాజిక వర్గానికి వ్యతిరేకంగా మాట్లాడటం విశేషం. మొత్తమ్మీద పవన్ వారాహి యాత్ర ఎన్నో ప్రశ్నలను సంధిస్తోంది, ఎన్నో చిక్కుముడులు వేస్తోంది. వీటన్నింటికీ సమాధానం ఎన్నికలే చెబుతాయి.

# పద్మావతి ఎక్స్ప్రెస్ రైల్లో దారుణం

**అనంతపురం**

ప్రయాణికుడ్ని రన్నింగ్ రైల్లో నుంచి తోసేసిన ఘటన కలకలంరేపింది. అనంతపురం జిల్లా గుత్తి రైల్వే స్టేషన్ సమీపంలో ఇద్దరు దుండగులు ప్రయాణికుల్ని బయటకు తోసేశారు. రైల్లో సీటు కోసం గొడవపడిన వారికి నచ్చచెప్పినందుకు రైల్లో నుంచి రమేష్ కుమార్ అనే ప్రయాణికుడిని ఇద్దరు వ్యక్తులు తోసేశారు. ప్రయాణికుడు రమేష్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రమేష్ కుమార్ది అన్నమయ్య జిల్లా పీటీఎం మండలం కుమ్మవారి పల్లె. స్వయంగా బాధితుడే 108కు సమాచారం ఇవ్వడంతో ఆసుపత్రికి తరలించారు. అతడికి డాక్టర్లు ట్రీట్మెంట్ అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.రైల్లో చైన్ లాగి మరీ చోరీమరోవైపు రైల్లో చోరీ ఘటన కలకలంరేపింది. రన్నింగ్ రైల్లో చైన్ లాగి నిద్రిస్తున్న మహిళల మెడలోని బంగారు గొలుసులను లాక్కెళ్లారు. చెన్నై నుంచి షిర్డీకి వెళ్తున్న షిర్డీసాయి ఎక్స్ప్రెస్ రైలు తెల్లవారుజామున 2:30 గంటలకు ఇస్వీ-కుప్పగల్లు రైల్వే స్టేషన్ మధ్య



రైలులో చైను లాగడంతో ఆగింది. ఎస్1, ఎస్9 స్లీపర్ బోగీల దగ్గరకు వచ్చిన దొంగలు కిటికీల పక్కన నిద్రిస్తున్న మహిళల మెడలోని బంగారు గొలుసులను లాక్కెళ్లారు. దొంగల్ని కొందరు మహిళలు ప్రతిఘటించగా నిద్రిస్తున్న ముగ్గురు మహిళల మెడలోని బంగారు గొలుసులను లాక్కెళ్లారు.అర్ధరాత్రి కావడంతో చల్ల గాలి కోసం ప్రయాణికులు కిటికీలను తెరచి ఉంచారు. దీంతో దొంగలు కింద నుంచే చోరీ చేశారు. రైలు అక్కడి నుంచి బయల్దేరి మంత్రాలయం రైల్వే స్టేషన్ చేరుకుంది. ఆదోని రైల్వే స్టేషన్లో గురువారం తెల్లవారుజామున 2:11కు స్టేషన్ చేరుకొని బయలుదేరినట్లు తెలుస్తోంది. ఇస్వీ-కుప్పగల్లు చైన్ లాగిన ప్రదేశంలో రైలు 11 నిమిషాల పాటు నిలిచిపోయినట్లు చెబుతున్నారు. రైల్వే గార్డు మెసేజ్ ద్వారా ఆదోని స్టేషన్ మేనేజర్కు సమాచారం అందించారట. షిర్డీ ఎక్స్ప్రెస్కు స్టాపింగ్ చైన్ లాగింది నిజమేనని.. అయితే ఎవరూ కూడా చైన్ స్నాచింగ్ జరిగినట్లు ఫిర్యాదు చేయలేదని రైల్వే పోలీసులు అంటున్నారు.

## కేటీఆర్ ముందు టిఆర్ఎస్ నాయకుల బాహాబాహి

**హైదరాబాద్**

కాచిగూడ డివిజన్లో నూతన మున్సిపల్ వార్డు కార్యాలయాన్ని ప్రారంభించేందుకు వచ్చిన మంత్రి కేటీఆర్ ముందే నాయకుల పోటాపోటీ నినాదాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అవినీతికి పాల్పడుతున్నాడని, పార్టీ సీనియర్ నాయకులను కార్యకర్తలను పట్టించుకోవడంలేదని, దళిత బంధు తరహా పథకాలలో అవినీతికి పాల్పడుతున్నాడని అంబర్పేట నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి మంత్రి కేటీఆర్ కి ఫిర్యాదు చేసారు. దాంతో ఎడ్ల సుధాకర్ రెడ్డి వర్గీయులు ఎమ్మెల్యే వర్గీల మధ్య స్వల్ప తోపులాట చేసుకుని పోటాపోటీగా నినాదాలు చేశారు. పోలీసులు వెంటనే స్పందించి ఇరువర్గాలను పంపించేశారు

## రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

**వరంగల్**

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఒకవైపు అకాల వర్షాలు, మరోవైపు ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటను కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం వారికి డబ్బులు ఇవ్వడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని కొమ్మూరి అన్నారు. అకాల వర్షానికి గురై పంట నష్టపోయిన రైతులు పంట నష్టపరిహారం కోసం దాదాపు రెండు నెలలు నుండి ఎదురుచూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని విమర్శించారు. జనగాం జిల్లా కేంద్రంలో కొమ్మురి ప్రతాప్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.

## రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

**వరంగల్**

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఒకవైపు అకాల వర్షాలు, మరోవైపు ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటను కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం వారికి డబ్బులు ఇవ్వడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని కొమ్మూరి అన్నారు. అకాల వర్షానికి గురై పంట నష్టపోయిన రైతులు పంట నష్టపరిహారం కోసం దాదాపు రెండు నెలలు నుండి ఎదురుచూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని విమర్శించారు. జనగాం జిల్లా కేంద్రంలో కొమ్మురి ప్రతాప్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.

## పేర్ని నానిపై జనసేన ఆగ్రహం

**విశాఖపట్నం**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్య లను జనసేన తీవ్రంగా ఖండిస్తోంది.ఈ మేరకు విశాఖ జీవీఎంసీ గాంధీ విగ్ర హం వద్ద జనసైనికులు నిరసన తెలి యజేశారు. రాష్ట్ర ప్రభుత్వంలోని లోపాలను పవన్ కళ్యాణ్ ప్రశ్నిస్తే , వైసిపి నాయకులు ఉలిక్కిపడుతు న్నారని వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ పై రెండు చెప్పులు చూపిస్తూ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టారు. వైసిపి నాయ కులు తమ వైఖరి మార్చుకోకుంటే వారాహి యాత్ర చక్రాల కింద పడి నలిగిపోవడం ఖాయమని స్పష్టం చేశారు.

## గ్రామ సచివాలయం లో ఎసిబి దాడులు

**ఎన్టీఆర్‌జిల్లా**

అల్లూరు గ్రామ పంచాయతీ వీఆర్వో టి.శివరామకృష్ణ 4000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. అల్లూరు గ్రామానికి చెందిన పిల్లి రవి కిరణ్ అనే రైతు పాస్ బుక్ విషయమై ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు పొలం సర్వేలో భాగంగా 50 సెంట్ల భూమికి పాస్ పుస్తకం ఇవ్వడం కోసం గ్రామ విఆర్వో శివరామకృష్ణ 4000 లంచం అడగగా 14400కు ఫిర్యాదు చేశాడనిఫిర్యాదు మేరకు రైతు తన పోలంలో విఆర్ఓకు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని ఏసీబీ అధికారి వెల్లడించారు

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరీల్లు దగ్ధం

**అశ్వారావుపేట**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం మల్లయిగుడెం పంచాయతీలోని నాగులగుంపులో ప్రమాదం జరిగింది. ఒక పూరీల్లు అగ్నికి ఆహుతయింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమని నిర్ధారించారు. నాలుగు లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్టు అంచనా వేసారు. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో ఇంటి యజమాని కుంజ నాగమణి, జోగారావు ఇల్లు వదిలి పరుగు తీసారు. 12బస్తాల ధాన్యం,లక్ష రూపాయిల నగదుతో సహా పూరీల్లు దగ్ధమయింది.

## యువకుడి ఆత్మహత్య

**గూడూరు**

తిరుపతి జిల్లా గూడూరు మండల పరిధిలోని నెల్లటూరు గ్రామంలో ఎస్టీ కాలనీలో ఒక నివాసంలో ఒక యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వెలుగులోకి వచ్చింది . గూడూరు రూరల్ పోలీసుల సమాచారం మేరకు రాజమండ్రి ప్రాంతానికి చెందిన గణేష్ అనే 28 సంవత్సరాల వయసు కలిగిన యువకుడు కేరళ రాష్ట్రంలో పనిచేస్తున్నాడు . అయితే నెలటూరు గ్రామంలో అతని సన్నిహితులైన వారి ఇంటిలో ఉరివేసుకొని మృతి చెందాడు . ఆ ఇంటి నుండి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి విచారణ చేపట్టారు . మృతుడు రెండు రోజుల క్రితం మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు .

# నెల్లూరు కార్పొరేషన్ కహానీలు

**నెల్లూరు :**

నెల్లూరు నగర పాలక సంస్థ అక్రమాలకు అడ్డాగా మారింది. కమిషనర్ వికాస్ మర్మత్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రెవెన్యూ విభాగంలో ఆ ముఖ్య అధికారికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. కమిషనర్ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుండటంతో ఆ అధికారి దానిని అలుసుగా తీసుకుని తన ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ వస్తున్నారు. ఇప్పుడు అది పరాకాష్టకు చేరింది. ఎంతవరకు వెళ్లిందంటే కమిషనర్ పరోక్షంలో అంతర్గత బదిలీల వరకు వెళ్లింది. సాధారణంగా కార్పొరేషన్‌లో అంతర్గత బదిలీలు చేయాలంటే తొలుత కమిషనర్‌తో చర్చించాలి. అనంతరం ఫైల్ సిద్ధం చేసి ఆయనకు పంపాలి. అయితే ఆ అధికారి ఎక్కువ చనువు తీసుకుని ఇటీవల వివిధ విభాగాల సూపరింటెండెంట్లను బదిలీ చేయాలని ఫైల్ సిద్ధం చేశారు. ఇక ఎన్నికల సీజన్ వస్తుందని భావించిన ఆ సూపరింటెండెంట్లు రాజకీయ ఒత్తిళ్లు ఎక్కువగా ఉంటాయని భావించి ఆ ముఖ్య అధికారిని ఆశ్రయించి తమ గోడు వెళ్లబోసుకోవడంతో ఆయన హడావిడిగా అందుకు సంబంధించిన ఫైల్ సిద్ధం చేయించినట్లు తెలిసింది. ఈ విషయం అకౌంట్స్ విభాగంలో సూపరింటెండెంట్‌కు తెలిసి కమిషనర్ వద్దకు వెళ్లి తన గోడు వెళ్లబోసుకుని వచ్చినట్లు సమాచారం. ఆమె చెప్పిన సమాచారం విని కమిషనర్ ఒక్కసారిగా విస్తుపోయినట్లు సమాచారం. తనకు తెలియకుండానే కార్యాలయంలో ఇంత జరుగుతోందా అని ఆయన విస్తుపోయారట. అకౌంట్స్ విభాగం అధికారిణి చెప్పినట్లుగానే అంతర్గత బదిలీల ఫైల్ కమిషనర్ వద్దకు చేరింది. ఆ ఫైల్ చూడటంతోనే కమిషనర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆ ఫైల్ సిద్ధం చేసిన రెవెన్యూ విభాగం ముఖ్యఅధికారిని పిలిచి క్లాస్ పీకినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఆ అధికారి వ్యవహార శైలిపై అనేక విమర్శలున్నాయి. తన ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకో వడం, ఉద్యోగులను వేధించడం వంటి చర్యలకు పాల్పడుతుంటారనే విమర్శలున్నాయి. ఇటీవల కార్పొరేషన్ ట్రెజరీలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి ఏదో ఒక విషయంలో ఒక సలహా ఇచ్చాడని ఆ అధికారికి ఇగో దెబ్బతిన్నది. దాంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ నాకే సలహాలు ఇస్తావా అంటూ ఆ ఉద్యోగిని అక్కడి నుంచి బదిలీ చేయాలని హుకుం జారీ చేసినట్లు సమాచారం. ఆయన వ్యవహార శైలిపై లోతుగా విచారణ నిర్వహిస్తే మరిన్ని విశేషాలు, చేస్తున్న అక్రమాలు వెలుగుచూసే అవకాశం ఉంది. కమిషనర్ ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# రాష్ట్రాల వారీ గణాంకాలు చూస్తే 'జీఎస్టీ'లో ఏపీ అగ్రస్థానం

**ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్**

**అమరావతి**

టీడీపీ పాలన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో పరిపాలన, ఆర్థిక పరిస్థితిపై చర్చకు సిద్ధామా ? ఏపీ ఆర్థిక పరిస్థితిపై చంద్రబాబు, యనమల తలో మాటా తగదు. స్పష్టత ఉంటే చర్చకు రావాలని చంద్రబాబు, యనమలకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సవాల్ విసిరారు. పాలన రాదు, ఆదాయం లేదు అంటూ ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలు బాధ్యతారాహిత్యం. పథకాలు ఇస్తే ఉచితాలు అంటున్నారు.. టీడీపీ ఇచ్చిన హామీలు ఉచితాలు కావా? తమకంటే ఎక్కువ ఇస్తామని ఇప్పుడు చెబుతున్నారు..మేం ప్రజలకు నేరుగా ఇస్తే ఉచితం, మీరిస్తే సముచితమా? పాలన రాదనేవారికి గడచిన నాలుగేళ్లుగా పన్ను వసూళ్లు పెరగడమే సమాధానమని మంత్రి అన్నారు. గతంలో కంటే మెరుగ్గా రహదారులపై ప్రభుత్వం వ్యయం చేసిందని అసెంబ్లీలో ఆధారాలతో సహా వెల్లడించాం. కర్ణాటకలో జీఎస్టీ పెరుగుదల 1 శాతం కన్నా తక్కువ పెరుగుదల. మహారాష్ట్ర దేశంలో రెండో స్థానంలో ఉన్నా, రాష్ట్ర జీఎస్టీ కూడా 1 శాతం తక్కువే. సెంట్రల్ జీఎస్టీతో పోలిస్తే



ఏపీలో 4 శాతం మేర అదనంగా పన్ను వసూళ్లు. కోవిడ్ విపత్తు ఉన్నా ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా మెరుగ్గా ఉంది. ఎన్నో కీలక సంస్కరణలతో పన్నుదారులకు అన్నివిధాల అండగా ప్రభుత్వం వుంది. అందువల్లనే పన్నువసూలులో ఆంధ్రప్రదేశ్ ముందంజ వేసింది. వాణిజ్య పన్నుల శాఖలోనూ చాలా సంస్కరణలు అమలు చేశాం. 'డీలర్ ఫ్రెండ్లీ' సీఎం జగన్ నాయకత్వంలోని ప్రభుత్వ విధానం. చీఫ్ కమిషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్స్ కార్యాలయం ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకున్నాం. ట్రేడర్లు, డీలర్లు వెంటపడి పన్నులు కట్టించడం కంటే వారే స్వయంగా పన్నులు చెల్లించే వ్యవస్థను తీసుకువచ్చాం. రోడ్లపై వేధించే చర్యలు, ఆకస్మిక తనిఖీలు ఎక్కడా లేవు. ఎక్కడైనా పొరపాట్లు జరిగిందని పరిశీలన చేసి నిర్ధారించుకున్న తర్వాతే తనిఖీలు చేస్తున్నారు. 2022-23లో రూ.28,103 కోట్లు పన్నులు ద్వారా వసూలు అయ్యాయి. అంతకు ముందు ఏడాది 2021-22లో రూ. 23,386 కోట్ల వసూలు. ఇన్వర్ట్ పిరమిడ్ తరహాలో పాలన విధానం వాణిజ్య పన్నుల శాఖలో అమలు చేస్తున్నాం. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఎప్పుడో ఒకసారి మాత్రమే వేతనాలు ఆలస్యం. కొన్ని విపత్కర పరిస్థితుల్లో పేద ప్రజల క్షేమమే మా ప్రథమ లక్ష్యం కూడా. పారదర్శకంగా నిర్ణయాలు అమలు కావాలనే సంస్కరణలు చేపట్టామని అన్నారు. ఒక రోడ్డు ఇబ్బందిని చూపించి, రాష్ట్రమంతా అలాగే ఉన్నట్లు రాయడం దారుణం. ప్రభుత్వ శాఖల విధులు బాధ్యతల్లో 'పిరమిడ్' విధానం. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఆలోచనతో కూడిన ఆచరణలు. విజిలెన్స్, ఎన్ఫోర్స్ మెంట్ ,ఆడిట్, రిజిస్ట్రేషన్ల వేర్వేరుగా విభజించి పారదర్శకతను పెంచాం. వ్యక్తులపరంగా పొరపాట్లు జరగకూడదని ఈ తరహా విధానం. అధికారులకు కూడా ఈ విభజించిన పద్ధతి ఓ వెసులుబాటు. పన్నులకు సంబంధించి బకాయిలను పరిష్కరించడం కోసం 'లీగల్ సెల్' ఏర్పాటు చేశామని అన్నారు.

ఈ కార్యక్రమానికి వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ గిరిజా శంకర్, అడిషనల్ కమిషనర్ కృష్ణమోహన్, కమిషనర్ రవిశంకర్, తదితరులు హాజరయ్యారు.

# బీజేపీలో డైలమాకు హైకమాండ్ తెర

**హైదరాబాద్ :**

తెలంగాణ బీజేపీలో నెలకొన్న డైలమాకు ఆ పార్టీ హైకమాండ్ తెర దించింది. బండి సంజయ్ నే పార్టీ అధ్యక్షుడుగా ఉంటారని.. ఆయనను మార్చేది లేదని మరోసారి ఖరాఖండిగా తేల్చేసింది. నిజానికి గత నెల రోజుల వ్యవధిలో ఇలా చెప్పడం రెండో సారి. పదే పదే ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే.. తెలంగాణ బీజేపీలో పరిస్థితులు అలా ఉన్నాయి మరి. గతంలో యాక్టివ్ గా పాదయాత్రలు చేసిన బండి సంజయ్.. ఇప్పుడు నెమ్మదించారు. పెద్దగా కార్యక్రమాలు చేపట్టడం లేదు. అదే సమయంలో ఆయనకు బదులుగా మరొకరికి చాన్సివ్వాలని బలమైన నేతల వర్గం ఢిల్లీ స్థాయిలో ప్రయత్నిస్తోంది. లేకపోతే వారంతా పార్టీ మారుతారన్న ప్రచారంతో బీజేపీలో గందరగోళం ఏర్పడింది. బీజేపీ కర్ణాటకలో ఓడిపోవడం.. ఆ పార్టీ కర్ణాటక శాఖకే కాదు.. తెలంగాణలోని బీజేపీకి కూడా ఇబ్బందికరంగా మారింది. అక్కడ ఓడిపోవడంతో.. తెలంగాణలోనూ సానుకూల వాతావరణం ఉండదన్న ప్రచారం ప్రారంభమయింది. దీంతో చేరికలు జరుగుతాయని ఆశపడుతున్న నేతలకు.. షాక్ తగిలినట్లయింది. చేరుతారనుకున్న వారు వెనక్కి తగ్గడమే కాదు.. ఉన్న వారు కూడా.. పక్క చూపులు చూస్తున్నారన్న భావన బలంగా ఏర్పడింది. కొంత మంది నేతలు వివాదాస్పద ప్రకటనలు చేయడమే దీనికి కారణం. పార్టీని ఇబ్బంది పెట్టే ప్రకటనలు చేస్తే సహించేది లేదని ఈ ప్రకటనల తర్వాత హైకమాండ్ ప్రతినిధుల నుంచి ప్రకటన వచ్చింది. తర్వాత వారు సైలెంట్ అయ్యారు..అయితే వివాదాస్పద ప్రకటనలతో నే కాదు...అసలు పార్టీ పరమైన వ్యవహారాల్లోనూ కనిపించడం లేదు. కర్ణాటక ఎన్నికల ముందు వరకూ కాంగ్రెస్ పార్టీ.. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం అవుతుందని చాలా మంది నమ్మలేదు. అదే కారణం చెప్పి.. కేసీఆర్ ను ఓడించాలంటే బీజేపీ వల్లనే అవుతుందని చాలా మంది కాంగ్రెస్ నేతలు బీజేపీలో చేరిపోయారు. అయితే ఇటీవలి కాలంలో బీజేపీ, బీఆర్ఎస్ మధ్య అండర్ స్టాండింగ్‌పై విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఇది ఆ నేతల్ని ఉక్కపోతకు గురి చేస్తోంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో దర్యాప్తు సంస్థలు కవిత జోలికి రాకపోవడం.. కేసీఆర్ కూడా బీజేపీపై విమర్శలు చేయకపోవడం కొత్త సమస్యగా మారింది. దీంతో వారు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్న ప్రచారం జరగడానికి కారణం అవుతోంది. అదే సమయంలో బండి సంజయ్ దూకుడు.. ఇతర నేతల్ని కలుపుకెళ్లలేకపోవడం.. పూర్తిగా మత పరమైన రాజకీయానికే ప్రాధాన్యం ఇవ్వడం వంటివి ఆ సీనియర్ నేతలకు నచ్చడం లేదు. ఇలాంటి వాతావరణాన్ని కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి ఉపయోగించుకుంటున్నారు. తెలంగాణ బీజేపీ సీనియర్లకు ముఖ్యంగా అసంతృప్తితో ఉన్నారనుకుంటున్న వారికి స్పష్టమైన సంకేతాన్ని బీజేపీ హైకమాండ్ పంపింది. బండి సంజయ్ ను మార్చేది లేదని చెప్పేసింది. సీనియర్లకు కీలక పదవులు ఉంటాయో ఉండవో చెప్పడం లేదు. బీజేపీలో ప్రచార కమిటీ చైర్మన్ లాంటి పదవులు ఉండవు. మరి బీజేపీలో ఉన్న నేతలంతా.. సర్దుకుపోతారా.. పోలోమంమటూ కాంగ్రెస్ కు పోతారా అన్నది ఇప్పుడు కీలకంగా మారింది. వారి నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు కానుంది.

# ఇప్పట్లో ఈటల పదవిపై క్లారిటీ వచ్చే ఛాన్సే ఉందా?

**హైదరాబాద్ :**

ఈటల రాజేందర్‌కు కీలక పదవి వస్తోంది.. త్వరలోనే ఆయనకు ప్రమోషన్.. ఇక తెలంగాణలో ఆయనకు తిరుగుండదు.. సీఎం కేసీఆర్‌పై ఊహించని అస్త్రాన్నే బీజేపీ ప్రయోగించబోతోంది.. ఇవీ గత వారం, పదిరోజులుగా గల్లీ నుంచి ఢిల్లీ వరకూ వినిపిస్తున్న మాటలు. అంతేకాదు.. అంతా అయిపోయిందని అధికారిక ప్రకటన ఒక్కటే మిగులుందని కూడా పెద్దఎత్తున వార్తలొచ్చాయ్..! ఈ వార్తలపై కేంద్రం నుంచి ఎలా రియాక్షన్ రాకపోవడం, పైగా ఖమ్మం సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణలో నెలకొన్ని తాజా పరిణామాలపై ఫుల్ క్లారిటీ వస్తుందని అందరూ భావించారు.. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల సభ రద్దయ్యింది. దీంతో నాటి నుంచి నేటి వరకూ ఈటలపై వచ్చిన రూమర్స్‌కు ఇంకా ఫుల్ స్టాప్ పడలేదు.. పైగా అగ్రనేతలు కూడా దీనిపై మౌనం పాటిస్తుండటంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. ఈటల పదవి, ప్రమోషన్‌పై మీడియా, సోషల్ మీడియా కోడై కూసింది కానీ ఇంతవరకూ క్లారిటీ రాలేదు. అయితే.. సరిగ్గా ఇదే



సమయంలో ఈటల రాజేందర్ మీడియా ముందుకొచ్చారు. ఇన్నిరోజులుగా నెలకొన్న ఈ పరిస్థితులకు ఫుల్ స్టాప్ పడుతుందని రాష్ట్ర నేతలు, అభిమానులు, కార్యకర్తలు భావించారు. అయితే.. కేసీఆర్ సర్కార్ విమర్శలు గుప్పించడం, ఇంకా కొన్ని విషయాలపై మాట్లాడారే కానీ తెలంగాణ బీజేపీలో నెలకొన్న పరిస్థితులపై కానీ.. ప్రమోషన్ గురించి కానీ కనీసం స్పందించడానికి కూడా సాహసించలేదు. కనీసం అంతా అధిష్టానం చేతిలో ఉందని కానీ.. అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని కూడా రాజేందర్ చెప్పలేదు. దీంతో ఇటు రాష్ట్రంలో.. అటు కేంద్రంలో ఏం జరుగుతోందో తెలియని పరిస్థితి. రాష్ట్రంలో రైతులకు సంకెళ్లు వేయడాన్ని ఈటల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. 'కిసాన్ సర్కార్ అంటూ..రైతులకు సంకెళ్లు వేస్తారా?. ఇంతకంటే దారుణం మరొకటి ఉంటుందా..? రైతులకు సంకెళ్లు వేసిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదు. పేదల భూములు గుంజుకొని పెద్ద మనుషులకు ఇస్తున్నారు. కోట్లు విలువైన భూములు గుంజుకుని లక్షలు ఇచ్చే అధికారం ఎవరిచ్చారు..?. బెదిరింపులకు, కేసులకు భయపడితే న్యాయాన్ని రక్షించుకోలేం. రైతులకు బీజేపీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది' అని ఈటల తెలిపారు. మొత్తానికి చూస్తే.. అమిత్ షా సభతో రాష్ట్ర బీజేపీలో నెలకొన్న గందరగోళానికి ఫుల్‌స్టాప్ పడుతుందని భావించినా అదేమీ జరగలేదు. పైగా గురువారం నాడు తరుణ్‌చుగ్ స్పందించి అధ్యక్ష పదవి మార్పు ఉండదని చెప్పారే కానీ ఈటల పదవి గురించి ప్రస్తావనే తీసుకురాలేదు. దీంతో ఇప్పట్లో ఈటల పదవిపై క్లారిటీ వచ్చే ఛాన్సే కనిపించట్లేదు. రాజేందర్‌కు పదవి ఇస్తారన్న వార్తల్లో నిజానిజాలెంతో తెలియాలంటే.. ఇస్తున్నామని కానీ లేకుంటే అస్సలు అలాంటిదేమీ లేదనిగానీ హైకమాండ్ నుంచి అధికారిక ప్రకటన వచ్చేంతవరకూ వేచి చూడాల్సిందే.

# 100 రూపాయిల టిక్కెట్ తో పల్లె వెలుగులో ఫ్రీ

**హైదరాబాద్ :**

గ్రామీణ, పట్టణ ప్రయాణికులకు ఆర్థికభారం తగ్గించేందుకు టీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. పల్లె వెలుగు బస్సులో ప్రయాణించే మహిళలు, సీనియర్ సిటిజన్ల కోసం టి-9 టికెట్ అందుబాటులోకి తెచ్చింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో టి-24, టి-6, ఎఫ్-24 టికెట్లను ఇప్పటికే అందిస్తోన్న సంస్థ.. తొలిసారిగా గ్రామీణ, పట్టణ ప్రయాణికుల సౌకర్యార్థం టి-9 టికెట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో శుక్రవారం టి-9 టికెట్ పోస్టర్‌ను టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ఆవిష్కరించారు. ఈ టికెట్ ఈ నెల 18(ఆదివారం) నుంచి పల్లె వెలుగు బస్సుల్లో కండక్టర్ల వద్ద అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. టి-9 టికెట్ పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే మహిళలు, సీనియర్ సిటిజన్స్‌కు వర్తిస్తుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఈ టికెట్ చెల్లుబాటు అవుతుంది. ఈ టికెట్ ద్వారా 60 కిలోమీటర్ల పరిధిలో ఒక్కసారి రానూపోను ప్రయాణం చెయొచ్చు. టి-9 టికెట్ కు రూ.100 ధరగా టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. టోల్ గేట్ చార్జీలపైన మినహాయింపు ఇచ్చింది. దీంతో ఈ టికెట్ ద్వారా ఒక్కోక్కరికి రూ.20 నుంచి రూ.40 వరకు ఆదా అవుతందని సంస్థ ప్రకటించింది. 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లు వయసు ధృవీకరణ కోసం తమ ఆధార్ కార్డును కండక్టర్లకు చూపించి



టి-9 టికెట్ పొందవచ్చు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే ఈ టికెట్లను కండక్టర్లు ఇస్తారు. తెలంగాణ రాష్ట్ర పరిధిలోనే ఈ టికెట్ చెల్లుబాటు అవుతుంది. "పల్లె వెలుగు బస్సుల్లో ప్రతి రోజు సగటున 15 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. అందులో మహిళలు, సీనియర్ సిటిజన్లు ఎక్కువగా ఉన్నారు. వారికి ఆర్థికభారం తగ్గించాలనే ఉద్దేశంతోనే పల్లెవెలుగు బస్సుల్లో టి-9 టికెట్‌కు టీఎస్ఆర్టీసీ యాజమాన్యం శ్రీకారం చుట్టింది. ఈ టికెట్ తో రూ.100 చెల్లించి 60 కిలోమీటర్ల పరిధిలో రానూపోను ప్రయాణించవచ్చు. గ్రామీణ, పట్టణ ప్రయాణికులు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని సంస్థను ఆదరించాలి." అని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ కోరారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇప్పటికే టి-24, టి-6, ఎఫ్-24 టికెట్లను అందుబాటులోకి తెచ్చామని, వాటికి ప్రయాణికుల నుంచి అనూహ్య స్పందన వస్తోందని గుర్తు చేశారు. ఆ టికెట్లకు మంచి స్పందన వస్తుండటంతో తొలిసారిగా గ్రామీణ, పట్టణ ప్రయాణికుల కోసం 'టి-9 టికెట్'ను తీసుకువ చ్చామని చెప్పారు. ఈ టికెట్ కు సంబంధించిన పూర్తి వివరాలకు టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040- 23450033ను సంప్రదించాలని సూచిం చారు. 'టి-9 టికెట్' పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి.రవిందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడీ)లు, పీవీ మునిశేఖర్, పురుషోత్తం, కృష్ణ కాంత్, సీటీఎం జీవన్ ప్రసాద్, సీఎంఈ రఘునాథరావు, సీఈఐటీ రాజశేఖర్, సీఎఫ్ఎం విజయపుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# మరో 15 రాష్ట్రాలు ఉంటే తప్పేంటీ

**నాగపూర్ :**

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్ మహారాష్ట్ర పర్యటనలో కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఎక్కువ రాష్ట్రాలు ఉంటే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. అమెరికా లాంటి దేశంలోనే 50 రాష్ట్రాలు ఉన్నాయని గుర్తు చేశారు. భారత్‌లో ఉంటే నష్టమేంటని అంటున్నారు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన కేసీఆర్... మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చాలా విషయాలు వివరించారు. తాము అధికారంలోకి వస్తే ఏం చేయబోతున్నామో వివరించారు. వీటితోపాటు దేశంలో ఉన్న ప్రత్యేక రాష్ట్రాల డిమాండ్స్‌పై కూడా స్పందించారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో ప్రత్యేక రాష్ట్రం కావాలని డిమాండ్లు ఉన్నాయని తెలిపారు కేసీఆర్. బిహార్‌లో మిథిలాంచల్ కోసం ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్నారని వివరించారు. తాము తెలంగాణ పోరాటం మొదలు పెట్టక ముందు పదేళ్ల నుంచి ఢిల్లీలో పోరాడుతున్నారని తెలిపారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు అవుతున్నా వారి పోరాటం ఇంకా కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు దేశంలో ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. దీన్ని కేంద్రం సీరియస్‌గా ఆలోచించాలన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత తాము 33 జిల్లాలను అభివృద్ధి చేశామని తెలిపారు. దీని వల్ల అభివృద్ధి వేగంగా జరుగుతుందని అభిప్రాయ పడ్డారు. పెద్ద జిల్లాలు ఉంటే అది సాధ్యమయ్యేది కాదన్నారు. అమెరికా లాంటి 34 కోట్ల జనాభా ఉన్న దేశమే 50 రాష్ట్రాలను ఏర్పాటు చేసుకుందన్నారు. మరి భారత్‌లో కూడా మరో 10-15 రాష్ట్రాలు ఏర్పడితే వచ్చే నష్టమేమీ లేదు కదా అని కామెంట్ చేశారు. దేశంలో ఏ వర్గం ఆనందంగా లేదన్నారు కేసీఆర్. ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ద్రవ్యోల్బణం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సారవంతమైన నేలలు ఉండగా పప్పుధాన్యాలను కూడా దిగుమతి చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులు ఇలా ఉండటానికి పార్టీలో వ్యక్తులో కాదన్నారు కేసీఆర్. వ్యవస్థల్లోనే మార్పులు రావాలని ఆకాంక్షించారు. వ్యవస్థల్లో, పరిస్థితుల్లో మార్పు కోసమే బీఆర్ఎస్ పని చేస్తోందన్నారు కేసీఆర్. ఎవరినో ఒకర్ని గెలిపించడానికో... ఓడించడానికో బీఆర్ఎస్ పుట్టలేది...మార్పు కోసం పని చేస్తోందని తెలిపారు. గుణాత్మకమైన మార్పు తీసుకురావడమే తమ పార్టీ ప్రధాన అజెండాగా అభివర్ణించారు. త్వరలోనే ఢిల్లీలో ఓ సమావేశాన్ని ఏర్పాటు చేసి మహిళా విధానంపై ప్రకటన చేస్తామన్నారు కేసీఆర్. మహిళలకు రాజకీయాల్లో అవకాశాలపై అడిగిన ప్రశ్నకు సమాధానంగా అన్ని రంగాల్లో భాగస్వామ్యం కల్పించాలన్నారు. గత ప్రభుత్వానికి చాలా సలహాలు ఇచ్చామని అవేవీ ఆచరణ సాధ్యం కాలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే మాత్రం చట్ట సభల్లో మహిళల ప్రాధాన్యత పెంచుతామన్నారు. 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని తెలిపారు.

# నేడు గిరిజన భవనానికి శంకుస్థాపన

**జయశంకర్ భూపాలపల్లి**



జూన్ 17న భూపాలపల్లి జిల్లాలో గిరిజన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని, దానికి అవసరమైన ఏర్పాటు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధించిన అధికారులను ఆదేశించారు .శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీలో గిరిజన భవన నిర్మాణానికి కేటాయించిన ఎకరం స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు.రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 17న నిర్వహించు గిరిజన ఉత్సవ కార్యక్రమం సందర్భంగా గిరిజన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని, భూపాలపల్లి లో గిరిజన భవన నిర్మాణానికి ప్రభుత్వం కృష్ణ కాలనీలో సర్వే నెంబరు 252 లో ఒక ఎకరా స్థలం కేటాయించిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని చదును చేయాలని, ఎత్తు పళ్ళాలు లేకుండా మట్టి పోయాలని కలెక్టర్ సూచించారు. గిరిజన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి అనంతరం అక్కడే గిరిజన నాయకులు, ఉద్యోగులు , ప్రజలు దాదాపు 600 మందితో నిర్వహించడం జరుగుతుందని దానికి అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ డిప్యూటీ సి.ఈ. ఓ. రఘువరన్, భూపాలపల్లి తాసిల్దార్ ఇక్బాల్ సింగరేణి అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మునిసినల్ కార్మికుల ధర్నా

**ఏలూరు**

ఏలూరు మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని అలాగే మున్సి పల్ కార్మికులను సచివాల యాలకి అప్పచెప్పడాన్ని వ్యతిరేకిస్తూ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్య దర్శి వి సాయిబాబు మాట్లాడుతూ వైయస్ఆర్ ప్రభుత్వం అధికారంలో రాకముందు మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని చెప్పారు .కానీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్స రాల పూర్తయినప్పటికీ ఎప్పటికీ మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. అంతేకాదు అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ విధానం రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని తీసుకొస్తామ న్నారు. కానీ ఇచ్చిన హామీని మరిచి కార్మికులను మోసం చేశారని ఎద్దేవా చేశారు. నేనున్నాను నేను విన్నాను మాట తప్పను మడవతప్పును అని చెప్పినటువంటి జగన్మోహన్ రెడ్డి ఈరోజు ఇచ్చిన హామీలను మరిచి కార్మికులపై భారాల మోపే పద్ధతుల్లో ఈరోజు మున్సిపల్ కార్మికులను సచివాలయాలకు అప్పచెప్పడాన్ని వ్యతిరేకించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం బాధాకరమ న్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, క్లబ్ డ్రైవర్లకు కనీస వేతనం 18,500ఇవ్వాలని ,ఇంజనీరింగ్ వర్కర్లకు రిస్క్ అలవెన్స్ అమలు చేయాలని, పర్మినెంట్ కార్మికులకు సరెండర్ లీవ్ లు ఇవ్వాలని, డిమాండ్ చేశారు.

# ఒకే రోజు 71 తీర్పులు వెల్లడించిన జస్టిస్ నందా

**హైదరాబాద్ :**

తెలంగాణ హైకోర్ట న్యాయమూర్తి సూరేపల్లి నంద కొత్త రికార్డు సృష్టించారు. ఏకంగా ఒక్క రోజు 71 తీర్పులను వెలువరించి చరిత్ర తిరగరాశారు. హైకోర్టు చరిత్రలో నందా ఇచ్చిన తీర్పులు విశేషమైనవి, అసమానమైనవి భావిస్తున్నారు. వేసవి సెలవుల తర్వాత హైకోర్టు పున: ప్రారంభం రోజునే అనేక తీర్పులు వెల్లడించారు. ఈ కేసులు న్యాయమూర్తి ప్రస్తావించిన అంశాలు చోటుచేసుకున్నాయి. మరో వైపు న్యాయమూర్తి సూరేపల్లి నందా కోర్టులో తీర్పులు చెప్పడం ద్వారా న్యాయ ప్రక్రియలో పారదర్శకతను పెంచాయి. ఒకేసారి గణనీయ సంఖ్యలో తీర్పులు నిస్సందేహంగా కేసుల బ్యాక్‌లాగ్‌ను కొంతమేరకు తగ్గించందనడంలో ఎలాంటి సందేహం లేదు. కోర్టులో పేరుకుపోతున్న కేసుల నేపథ్యంలో బ్యాక్‌లాగ్‌లను క్లియర్ చేయడం ద్వారా న్యాయస్థాన వ్యవస్థపై నమ్మకం పెరుగుతుంది. వ్యాజ్యదారులకు సకాలంలో న్యాయాన్ని అందించడంలో సహాయపడుతుంది న్యాయవ్యవస్థ యొక్క సమర్థవంతమైన పనితీరును ప్రోత్సహిస్తుంది. జడ్జి సూరేపల్లి నందా ఒకేసారి పెద్ద ఎత్తున తీర్పులతో న్యాయ వ్యవస్థ పై ప్రభావం పడి విశ్వసనీయతకు దోహదం చేస్తాయి. 1969లో జన్మించిన సూరేపల్లి నందా... 28 ఏళ్లపాటు హైకోర్టులో సివిల్, క్రిమినల్ సహా అన్ని విభాగాల్లో ప్రాక్టీస్ చేశారు. బీఏ ఇంగ్లీష్ లిటరేచర్, ఎల్ఎల్‌బీ విద్యను పూర్తిచేశారు. 1993లో హైకోర్టు న్యాయవాదిగా నమోదు చేయించుకున్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తరఫున అనేక కార్యక్రమాల్లో సేవలు అందించారు. ఇటీవలే హైకోర్టు ఆమెను డిజిగ్నేటెడ్ సీనియర్ న్యాయవాదిగా గుర్తించి న్యాయమూర్తిగా అవకాశం ఇచ్చారు.

# 10వ తరగతి విద్యార్థిపై పెట్రోలు పోసి నిప్పు

**గుంటూరు,:**

రోజూలాగే ట్యూషన్ కు వెళ్లిన ఓ పదో తరగతి విద్యార్థిపై ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పంటించారు. అతడు కేకలు వేయడం గమనించిన స్థానికులు అతడిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మరణించాడు. అయితే విద్యార్థిని స్నేహితులే ఈ దారుణానికి పాల్పడ్డారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం రాజోలు పంచాయతీ పరిధి ఉప్పలవారిపాలానికి చెందిన ఉప్పల అమర్నాథ్ స్థానిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ప్రతిరోజూ ఉదయం రాజోలులో ట్యూషన్ కు వెళ్తున్నాడు. రోజూలాగే శుక్రవారం రోజు ఉదయం కూడా ట్యూషన్ కు వెళ్తుండగా.. మార్గం మధ్యలో రెడ్లపాలెం వద్ద గుర్తు తెలియని దుండగులు బాలుడిపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. మంటలు అంటుకోవడంతో అమర్నాథ్ గట్టిగా కేకలు వేయడం ప్రారంభించాడు. అది విని విషయం గుర్తించిన స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు జీజీహెచ్ కు తరలించారు. కానీ ఆలోపే అమర్నాథ్ మృతి చెందాడు. అయితే విషయం తెలుసుకున్న బాలుడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తమ కుమారుడి మృతికి కారణం అయిన వాళ్లను కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. అయితే అమర్నాథ్ చనిపోయేకంటే ముందు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చినట్లు తెలుస్తోంది. అందులో తన స్నేహితులే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని చెప్పినట్లు సమాచారం. ముఖ్యంగా తోటి విద్యార్థి వెంకటేశ్వర్ రెడ్డి, మరికొందరు స్నేహితులు తనపై పెట్రోల్ పోసి నిప్పంటించారని పోలీసులకు అమర్నాథ్ వివరించాడని.. ఈక్రమంలోనే పోలీసుల వారిని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై చెరుకుపల్లి ఎస్సై కొండారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నాపై కేసు దారుణం హరగోపాల్

**హైదరాబాద్ :**

తెలంగాణ పోలీసులు పెట్టిన రాజద్రోహం కేసుపై ప్రొఫెసర్ హరగోపాల్ స్పందించారు. 152 మందిపై ఉపా చట్టం కింద కేసు పెట్టడం దుర్మార్గమన్నారు. 'పోలీసుల అత్యుత్సాహంతోనే నాపై ఉపా చట్టం కింద కేసు పెట్టారు. ప్రభుత్వ పెద్దలకు తెలిసి నాపై కేసు నమోదైందని అనుకోవడం లేదు. నేను ఏ మావోయిస్టును కలిశానో.. ఎక్కడ సమావేశమయ్యానో డీజీపీ చెప్పాలి. తెలంగాణలో మావోయిస్టులే లేరన్న డీజీపీ ఎక్కడ సమావేశమయ్యారో చెప్పాలి. నాపై నమోదైన కేసుపై పౌరసమాజం స్పందించిన తీరు సంతృప్తినిచ్చింది. ఐఏఎస్ స్థాయి అధికారులు కూడా నాపై పెట్టిన కేసును వ్యతిరేకిస్తున్నారు. ఇది పోలీసుల అత్యుత్సాహం కావొచ్చు' అని హరగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ప్రొఫెసర్ హరగోపాల్‌పై ఉపా కింద కేసు పెట్టడంపై ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు భగ్గుమంటున్నాయి.కాగా 2002 ఆగస్టు 19న ములుగు జిల్లా తాడ్వాయి పీఎస్ లో చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం యూఏపీఏ కింద హరగోపాల్ పై కేసు నమోదు చేశారు. యూఏపీఏ, ఆర్మ్స్ యాక్ట్ తో పాటు 10 సెక్షన్ల కింద హరగోపాల్ తో పాటు 152 మందిపై కేసు నమోదు చేశారు పోలీసులు. అలాగే మావోయిస్టు పుస్తకాల్లో హరగోపాల్ పేరుందని, ప్రజా ప్రతినిధులపై దాడికి



కుట్ర చేశారని పోలీసులు ఆరోపిస్తున్నారు.పౌర హక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్‌పై దేశద్రోహం కేసు నమోదు అయింది. ఉపా చట్టం కింద గత ఏడాది ఆగస్టులో 19న ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేషన్ లో కేసు ఫైల్ అయింది. ఇదే కాక ఆయుధాల చట్టం, సెక్షన్ 10 కింద కేసులు నమోదు అయ్యాయి. హరగోపాల్‌తో పాటు 152 మంది ఉద్యమకారులు, మేధావులు ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా ఉన్నారు.పీపుల్స్ డెమొక్రటిక్ మూవ్‌మెంట్ (పీడీఎం) అధ్యక్షుడు చంద్రమౌళిని రెండు నెలల కింద పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయన బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే, అతడిపై మరిన్ని కేసులు ఉన్నాయని, బెయిల్‌పై విచారణ చేపట్టిన రంగారెడ్డి జిల్లా కోర్టుకు పోలీసులు తెలియజేశారు. మొత్తం అన్ని కేసుల వివరాలూ అందజేయాలని కోర్టు ఆదేశించడంతో పోలీసులు ఈ ఎఫ్ఐఆర్‌ను కోర్టు ముందు పెట్టారు. దీంతో ఈ విషయం బయటపడింది.ప్రొఫెసర్ హరగోపాల్ మావోయిస్టులకు సహాయసహకారాలు అందిస్తున్నారని, బీరెల్లి కుట్రలో ఆయన భాగం అయ్యారని, పైగా నిషేధిత మావోయిస్టుల పుస్తకాల్లో ఆయన పేరు ఉందనే అభియోగాలు నమోదు అయ్యాయి. ఇంకా మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు పుల్లూరు ప్రసాదరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం, ఆయుధాల ద్వారా రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడం, ప్రభుత్వాన్ని కూలదోయడం, పార్టీకి నిధులు సమకూర్చుకోవడం, అమాయక యువకులను మావోయిస్టు పార్టీలోకి రిక్రూట్ చేసుకోవడం వంటి పనులు చేసినట్లు పోలీసులు అభియోగాలు నమోదు చేశారు. నిందితులుగా ఉన్న వారిలో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ముంబై హైకోర్టు జడ్జిగా పనిచేసిన సురేశ్ (జస్టిస్ సురేశ్ ఎఫ్ఐఆర్ నమోదయ్యేనాటికే చనిపోయారు) ప్రొఫెసర్ పద్మజా షా, హైకోర్టు సీనియర్ న్యాయవాది వీ రఘునాథ్, చిక్కుడు ప్రభాకర్ తదితరుల పేర్లు ఉన్నాయి.ప్రొఫెసర్ హరగోపాల్, పద్మజాషా లాంటి వారిపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తేయాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ ఎం. రాఘవాచారి డిమాండ్ చేశారు. మరోవైపు విద్యా మేధావులను ఇరికించడం వెనుక కుట్ర ఉందని, కేసు వివరాలను బహిర్గత పర్చాలని విద్యా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.


# 3వ రోజు కొనసాగుతున్న ఐటీ సోదాలు

**హైదరాబాద్ :**

తెలంగాణలో ఐటీ సోదాలు మూడో రోజు కొనసాగుతున్నాయి. లైఫ్ స్టైల్ మధుసూదన్ రెడ్డిని సీన్‌లోకి తీసుకొచ్చింది ఐటీ శాఖ. ఆయన నివాసంలో కూడా ఐటీ అధికారుల తనిఖీలు చేస్తున్నారు. మొబైల్స్ స్వాధీనం చేసుకొని విచారిస్తున్నారు. మధుసూధన్ రెడ్డి, భార్య, కుమారుడిని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు మర్రి, పైళ్లతో సహ మధుసూధన్ రెడ్డి నివాసాలపై సోదాలు కొనసాగుతున్నాయి. రియల్ ఎస్టేట్ భాగస్వామ్య వ్యాపార లావాదేవీలపై ఐటీ ఆరా తీస్తోంది ఐటీ శాఖ. ఇటీవలి కాలంలో బిఆర్ఎస్ నేతలతో మధుసూధన్ రెడ్డి జరిపిన లావాదేవీలపై ఎంక్వయిరీ చేస్తోంది. హైదరాబాద్ భారీ ప్రాజెక్టులు చేపట్టిన సంస్థతో జరిగిన ఒప్పందాలపై దర్యాప్తు చేస్తోంది. బీఆర్ఎస్ నేతల రియల్ ఎస్టేట్ సిండికేట్ పై ఐటీ కన్నేసింది. ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి ఇళ్లతో పాటు వారి బంధువులు, కార్యాలయాల్లో మూడో రోజు సోదాలు నిర్వహిస్తున్నారు ఆదాయ పన్ను శాఖ అధికారులు. హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఈ ఐటీ రైడ్స్ జరుగుతున్నాయి. ఇప్పటికే పలు కీలక పత్రాలతో పాటు కంప్యూటర్ హార్డ్ డిస్క్ లు బ్యాంక్ లాకర్స్ ను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. సుమారు 60 ప్రాంతాల్లో 400 మంది ఐటీ అధికారులు ఈ సోదాల్లో పాల్గొంటున్నట్లు సమాచారం. ఆదాయ పన్ను శాఖ అధికారులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి ఇళ్లలో సోదాలు కొనసాగిస్తున్నారు. నిన్న(బుధవారం) అంతా నివాసాలు, అలాగే కుటుంబ సభ్యులు, బంధువుల వివరాలు రాబట్టిన అధికారులు నేడు వారి వ్యాపార లావాదేవీల గురించి ఆరా తీస్తున్నారు. ఎమ్మెల్యే మర్రి శేఖర్ రెడ్డికి సంబంధించిన కంపెనీలు వాటికి సంబంధించిన ఆడిటర్లు వారి ఆర్థిక లావాదేవీల పై ఐటీ దృష్టి పెట్టింది. అంతేకాకుండా గత రెండేళ్లుగా కంపెనీకి సంబంధించిన వ్యాపార వ్యవహారాలు వారు చెల్లిస్తోన్న పన్నులుకూ మధ్య భారీ వ్యత్యాసాన్ని ఐటీ అధికారులు గుర్తించినట్టు తెలుస్తోంది. మరోవైపు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ భార్య వనితా రెడ్డికి చెందిన తీర్థా గ్రూప్ సంస్థ, వైష్ణవి వ్యాపార సంస్థలకు సంబంధించిన లావాదేవీలను కూడా ఐటీ అధికారులు పరిశీలించినట్లు తెలుస్తోంది. అలాగే తీర్థా గ్రూప్ కు డైరెక్టర్ గా ఉన్న వనితా రెడ్డి బంధువుల ఇళ్లలో కూడా సోదాలు జరిపి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారట ఐటీ అధికారులు. అలాగే హైదరాబాద్, బెంగళూరులో సాగించిన వెంచర్లు, విల్లాల అమ్మకాల్లో నగదు లావాదేవీలపై కూడా ఆరా తీస్తున్నారు. అందులో భాగంగా ఎమ్మెల్యేలు వారి కుటుంబ సభ్యుల పేర్లతో ఉన్న బ్యాంకు లాకర్లను గుర్తించగా కీలక డాక్యుమెంట్లు, విలువైన ఆభరణాలు గుర్తించినట్లు సమాచారం. గత కొన్ని రోజులుగా జరుగుతోన్న ఐటీ సోదాలపై నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి స్పందించారు. గతంలోనూ ఇలాగే తమ కంపెనీల్లో ఐటీ సోదాలు జరిగాయని ఎమ్మెల్యే అన్నారు. అప్పుడు లావాదేవీల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని ఆదాయ పన్ను అధికారులే రెండు అవార్డులు ఇచ్చారని చెప్పారు. ఇప్పుడు కూడా అలాగే సోదాలు చేసి మరో రెండు అవార్డులు ఇస్తారని అన్నారు. గత రెండు రోజులుగా తమ కంపెనీల్లో సోదాలు చేస్తున్నారని, ఈ సోదాలు ఎప్పుడు పూర్తవుతాయో తెలియదని అన్నారు. ఐటీ అధికారులు తీను సహనాన్ని పరిక్షించేలా ఉందని అసహనం వ్యక్తం చేశారు. కానీ ఐటీ అధికారులు అడిగిన వివరాలు అన్నీ అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అయితే సోదాల్లో తమ సంస్థల ఉద్యోగుల పట్ల అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారనిన తెలుస్తోందని, అలాంటి పద్ధతి మంచిది కాదని హితవు పలికారు. ఏదైనా లోపాలు ఉంటే అందుకు తగిన పన్నులు కట్టించుకోవాలిగానీ ఇలా చేయడం సరికాదన్నారు.

# స్టాలిన్ కు అన్నామలై వార్నింగ్

**చెన్నై:**





తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ అరెస్ట్‌తో అక్కడి రాజకీయాలు వేడెక్కాయి. ముఖ్యమంత్రి స్టాలిన్ ఇప్పటికే బీజేపీపై డైరెక్ట్ వార్ ప్రకటించారు. “అనవసరంగా రెచ్చగొట్టద్దు” అంటూ వార్నింగ్ ఇచ్చారు. బీజేపీకి హెచ్చరికలు చేస్తూ ఓ వీడియో కూడా విడుదల చేశారు. “మా క్యాడర్ జోలికి రావద్దు” అని తేల్చి చెప్పారు. దీనిపై తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నమలై తీవ్రంగా స్పందించారు. శివగంగలో ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన...స్టాలిన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ క్యాడర్‌కి వార్నింగ్ ఇచ్చి స్టాలిన్ హద్దులు దాటారని మండి పడ్డారు. కనిమొళిని అరెస్ట్ చేసినప్పుడు కూడా స్టాలిన్ ఇంతగా అసహనానికి లోనుకాలేదని సెటైర్లు వేశారు. “కనిమొళిని అరెస్ట్ చేసినప్పుడు కూడా ముఖ్యమంత్రి స్టాలిన్ ఇలా అసహనానికి గురి కాలేదు. అంటే...తమిళనాడు ప్రజలు అనుకుంటున్నట్టుగానే.. .సెంథిల్ బాలాజీ డీఎమ్‌కే పార్టీకి ట్రెజరర్‌గా పని చేస్తున్నాడు. బీజేపీకి వార్నింగ్ ఇచ్చి ఆయన హద్దులు దాటి మాట్లాడారు. మా క్యాడర్‌ని ముట్టుకోవద్దని వార్నింగ్ ఇస్తారా. నేనూ అదే అంటున్నా. బీజేపీ క్యాడర్‌ని టచ్ చేసి చూడండి. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. కచ్చితంగా దీటైన బదులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. రెండేళ్లుగా తమిళనాడు ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేకపోయింది ఈ ప్రభుత్వం”సెంథిల్ బాలాజీ అరెస్ట్ తరవాత తమిళనాడు ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కేంద్రదర్యాప్తు సంస్థలు రాష్ట్రంలో అడుగు పెట్టడానికి వీల్లేదని ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి ఇస్తేనే సీబీఐ రాష్ట్రంలోకి రావాలని సీఎం స్టాలిన్ నిర్ణయించారు. దాంతో తెలంగాణ, పశ్చిమ బెంగాల్, కేరళ, రాజస్థాన్ రాష్ట్రాల బాటలో తమిళనాడు నడుస్తున్నట్లు అయింది. తమిళనాడు ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఇకపై ఏదైనా దర్యాప్తు చేయడానికి ముందు సీబీఐ ఈ రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం తీసుకున్న పదో రాష్ట్రంగా నిలిచింది తమిళనాడు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షపార్టీల నేతల్ని ఇబ్బందులకు గురిచేసేందుకు దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తుందని సీఎం స్టాలిన్ ఆరోపించారు. అందువల్లే తాము రాష్ట్రంలో సీబీఐ విచారణకు రావాలంటే సాధారణ అనుమతిని ఉపసంహరించుకుంటూ నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడు మంత్రి వి సెంథిల్ బాలాజీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇఆ) దాడులపై తీవ్రంగా స్పందించారు. రాజకీయ ప్రత్యర్థులను బెదిరింపులకు గురిచేయడానికి ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను ఉసిగొల్పుతున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.తమిళనాడు విద్యుత్ శాఖ మంత్రి సెంథిల్ బాలాజీ, ఆయన సోదరుడు అశోక్ నివాసాలపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులు నిర్వహించింది. దాదాపు 17 గంటల పాటు ఈ సోదాలు జరిగాయి. తరవాత చెన్నై నుంగంబాక్కంలోని ఈడీ కార్యాలయానికి తరలించారు. సెంథిల్ బాలాజీని విచారణ కోసం తీసుకెళ్లారా లేక అరెస్టు చేశారా అనే దానిపై సందిగ్ధత నెలకొనగా, ఆయనను అరెస్టు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. సెంథిల్ బాలాజీని అధికారులు తీసుకెళు ుండగా అకస్మాత్తుగా ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో ఆయనను ఒమందురార్ ప్రభుత్వాసుపత్రిలోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చేర్పించారు. ఆయన్ను ఆస్పత్రికి తీసుకెళ్తుండగా ఏడుస్తూ కనిపించారు.

# హైదరాబాద్ లో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్ :**

శుక్రవారం, శనివారం హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నగరానికి రాబోతున్నారు. ఈ క్రమంలోనే శుక్ర, శని వారాల్లో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉండబోతున్నాయి. ఈరోజు సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు.. 17వ తేదీ ఉదయం 6 నుంచి 8 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సీటీఓ జంక్షన్, పీఎన్టీ ఫ్లైఓవర్, జంక్షన్, హెచ్పీఎస్ స్కూల్ ఔట్ గేట్, బేగంపేట ఫ్లైఓవర్, గ్రీన్ ల్యాండ్స్ జంక్షన్, మొనప్ప జంక్షన్, యశోద హాస్పిటల్ రోడ్డు, ఎంఎంటీఎస్, వీవీ స్టాచ్యూ జంక్షన్, పంజాగు?ట జంక్షన్, ఎన్ఎఫ్సీఎల్ జంక్షన్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు తలెత్తాయి. సికింద్రాబాద్ నుంచి వయా బేగంపేట మీదుగా అమీర్ పేట, మెహదీపట్నం వెళ్లే ఆర్టీసీ బస్సులు ఈ రూట్ లో రాకుండా అప్పర్ ట్యాంక్ బండ్ పై దారి మళ్లించనున్నారు. రాజ్ భవన్ రోడ్, మొనప్ప జంక్షన్, వీవీ స్టాచ్యూ ఈ మార్గాల్లో రెండువైపులా రోడ్ మూసేశారు. పంజాగుట్ట రాజ్ భవన్ క్వార్టర్స్ రోడ్డులో వాహనాలకు అనుమతి లేదు. సీటీఓ జంక్షన్, మినిస్టర్ రోడ్డులో వచ్చే వాహనాలను రసూల్ పురా జంక్షన్ వద్ద కొంత సమయం పాటు నిలిపివేస్తారు. పంజాగుట్ట, గ్రీన్ ల్యాండ్స్ మీదుగా బేగంపేట ఎయిర్ పోర్టు మీదుగా వచ్చే వాహనాలను ప్రకాష్ నగర్ టీ జంక్షన్ వద్ద కొంత సమయం నిలుపుదల చేస్తారు. ఈ రూట్ లలో ప్రయాణించే వాహనదారులు ఆయా సమయాల్లో ప్రత్యామ్నాయ రూట్లలో వెళ్లాలని పోలీసులు సూచించారు. విషయం తెలియకుండా వస్తే ట్రాఫిక్ లో ఇరుక్కు పోవాల్సిందేనని చెప్పారు. అసలే ఎండాకాలం కాబట్టి త్వరగా ఇళ్లకు, ఆఫీసులకు వెళ్లిపోయే ప్రయత్నం చేయాలన్నారు.

# లవర్ తో కలిసి భర్త హత్య

**లక్నో:**

యూపీలో దారుణ హత్య జరిగింది. ప్రియుడితో కలిసి ఓ మహిళ భర్తను కిరాతకంగా చంపేసింది. ఆ తరవాత ఆ డెడ్‌బాడీని సెప్టిక్ ట్యాంక్‌లో పడేసింది. మండల్ గ్రామంలో ఈ హత్య జరిగినట్టు పోలీసులు వెల్లడించారు. ఇప్పటికే ఆ మహిళను, ఆమె ప్రియుడిని అరెస్ట్ చేశారు. జూన్ 6వ తేదీ నుంచి సాగర్ (మృతుడు) కనిపించకుండా పోయాడు. మిస్ అయ్యాడుకున్న వ్యక్తి సెప్టిక్ ట్యాంక్‌లో శవంలా కనిపించాడు. వెంటనే భార్యను విచారించడం మొదలు పెట్టారు పోలీసులు. నిందితురులా అశియా నేరాన్ని అంగీకరించింది. లవర్‌తో కలిసి భర్తను హత్య చేసి సెప్టిక్ ట్యాంక్‌లో పడేసినట్టు వివరించింది. వివాహేతర సంబంధం గురించి తన భర్తకు తెలిసిపోయిందని, అందుకే ఇద్దరం కలిసి చంపేశామని చెప్పింది. ఈ స్టేట్‌మెంట్‌ని రిజిస్టర్ చేసుకున్న పోలీసులు నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. జూన్ 6వ తేదీన హత్య చేసి...నిర్మాణంలో ఉన్న ఓ ఇంట్లోని సెప్టిక్ ట్యాంక్‌లో బాడీని పడేశారు. ఈ హత్య చేసిన తరవాత కూడా అదే ఇంట్లో ఉంది ఆ మహిళ. జూన్ 9వ తేదీన పోలీసులు ఆ శవాన్ని గుర్తించి బయటకు తీశారు. సాగర్ మిస్ అయ్యాడని పోలీసులకు ఫిర్యాదు చేయగా...ఇదంతా బయట పడింది. ఢిల్లీలోని ఫరియాబాద్‌లో దారుణ హత్య జరిగింది. ఓ వ్యక్తి మహిళను ఓయో హోటల్‌లోనే హత్య చేశాడు. తనతో కాకుండా మరో వ్యక్తితో సన్నిహితంగా ఉంటోందన్న కక్షతో హోటల్ రూమ్‌లో హతమార్చాడు 24 ఏళ్ల యువకుడు. ఢిల్లీలోని ఓ కంపెనీలో అకౌంటెంట్‌గా పని చేస్తున్న ఆకాశ్...ఓ మహిళతో దాదాపు 8 ఏళు ‿గా సన్నిహితంగా ఉంటున్నాడు. అయితే..ఈ మధ్య తన ప్రవర్తనలో మార్పు వచ్చిందని, వేరే వ్యక్తికి దగ్గరవుతుందన్న అనుమానంతో హోటల్‌కి పిలిచి హత్య చేశాడని పోలీసులు వెల్లడించారు. ఫరియాబాద్‌లోని ఔఊఖఅ చౌక్ వద్ద ఓయో హోటల్‌కి రావాలని ఆ మహిళకు చెప్పాడు. రూమ్‌లోనే ఇద్దరికీ వాగ్వాదం జరిగింది. ఆవేశంతో ఊగిపోయిన ఆకాష్..తాడుతో ఉరి బిగించి చంపేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. హోటల్‌లో ఉన్న నిందితుడుని అరెస్ట్ చేశారు. మహిళ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించారు. మహిళను చంపేందుకు వినియోగించిన తాడునీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మర్డర్ కేస్ నమోదు చేసి...రిమాండ్‌లోకి తీసుకున్నారు. కేసుని విచారించిన తరవాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని స్పష్టం చేశారు. ముంబయిలో అత్యంత దారుణమైన సంఘటన జరిగింది. ఓ మహిళను ముక్కలు ముక్కలుగా నరికాడు ఓ వ్యక్తి. వీళ్లిద్దరూ చాన్నాళ్లుగా సహజీవనం చేస్తున్నారు. పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం...డెడ్‌బాడీని ముక్కలు చేయడమే కాదు. వాటిలో కొన్ని భాగాల్ని కుక్కర్‌లో వేసి ఉడికించాడు. మరి కొన్ని అవయవాలను మిక్సీలో వేసి గ్రైండ్ చేశాడు. తలుచుకుంటేనే ఒళ్లు వణికిపోయేంత పాశవికంగా ప్రవర్తించాడు. ఇంటిని సీజ్ చేసిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు.

## తిరుపతిలో భారీ అగ్ని ప్రమాదం

**తిరుపతి :**

తిరుపతి రైల్వే స్టేషన్ సమీపంలో అగ్నిప్రమాదం జరిగింది. ఫొటో ఫ్రేమ్స్ తయారీ షాప్‌లో ప్రమాదం చోటు చేసుకోవడంతో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. ఘటనాస్థలికి సమీపంలో గోవిందరాజు స్వామి ఆలయ రథం ఉండడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు. తిరుపతి రైల్వే స్టేషన్ సమీపంలో అగ్నిప్రమాదం జరిగింది. ఫొటో ఫ్రేమ్స్ తయారీ షాప్‌లో ప్రమాదం చోటు చేసుకోవడంతో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. ఘటనాస్థలికి సమీపంలో గోవిందరాజు స్వామి ఆలయ రథం ఉండడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు. మంటలు మరింత పెరిగితే రథానికి నిప్పంటుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో రథాన్ని అక్కడి నుంచి తరలించేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు భారీగా మంటలు చెలరేగుతుండడంతో మాడ వీధుల్లో రాకపోకలు నిలిపేశారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలార్పుతున్నారు. కాగా ఈ ప్రమాదంలో ఇంకా మంటలు అదుపులోకి రానట్లు తెలుస్తోంది. మంటలార్పేందుకు ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు మంటల్లో ఎవరైనా చిక్కుకున్నారా అని అధికారుల ఆరా తీస్తున్నారు. భారీగా ఎగిసిపడుతున్న మంటలతో స్థానికులు, శ్రీవారి భక్తులు ఆందోళన చెందుతున్నారు. షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ప్రమాదంలో భారీగా వాహనాలు కాలిపోయినట్లు తెలుస్తోంది. దీంతో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రతిభకు పురస్కారం

**రామచంద్రాపురం**

ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యా ర్థులు తమ ప్రతిభ పాటవాలతో పాటు సృజనాత్మకతను మరింత పెంచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ఆకాంక్షించారు. మంత్రి రామచంద్రపురం నియోజవర్గం పరిధిలోని జగనన్న ఆణిముత్యాలు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిం చేందుకు రామచంద్రపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కళాశాలలో చదివే విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే ఉద్దేశ్యంతో ప్రోత్సాహకరమైన విధానాలు అవలంబిస్తున్నారన్నారు. వీటిని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసి మరింతగా రాణించి తమ ప్రతిభ పాటవాలతో అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారిని సింధు సుబ్రహ్మణ్యం లతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులు వారి తల్లితండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఇంటర్, టెన్త్ లలో ప్రతిభ కనబరిచిన 8 మందికి మొదటి బహుమతిగా 15,000 రూపాయలు, రెండవ బహుమతిగా 10,000 మూడవ బహుమతిగా 5వేల రూపాయల నగదు పురస్కారంతోపాటు శాలువా, ప్రశంసా పత్రం అందించారు. పదిహేను వేల రూపాయలు చొప్పున ఆరుగురికి ,పదివేల రూపాయలు చొప్పున ఒకరికి, 5000 చొప్పున ఒకరికి మొత్తం ఎనిమిది మందికి 1,05,000 నగదును అందించారు.

## తొలి టీ, కాఫీ, వాటర్ ఆటోమేటిక్ వెండింగ్ మెషిన్

**హైదరాబాద్ :**

హైదరాబాద్ మరో అద్భుత ఆవిష్కరణకు వేదికైంది. ప్రపంచంలోనే తొలి టీ, కాఫీ, వాటర్ ఆటోమేటిక్ వెండింగ్ మెషిన్‌ను ప్రారంభించారు. పూర్తిగా ఆటోమెటెడ్‌గా పనిచేసే ఈ మిషిన్‌ను గురువారం నగరంలో మొదలు పెట్టారు. మెషిన్‌పై ఉండే ఖీఖీ కోడ్‌ని స్కాన్ చేయడం ద్వారా మీకు కావాల్సిన వస్తువులను సెలక్ట్ చేసుకోవచ్చు. పి. వినోద్ కుమార్ అనే వ్యక్తి ఈ ఆటోమేటెడ్ వెండింగ్ మెషీన్‌ను రూపొందించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ‘భారత్‌లాంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో సాధారణ ప్రజలకు వెండింగ్ మెషీన్లు అందుబాటులో లేవు, ఇండియాలో 100 మాల్స్‌లో కేవలం ఒక మిషన్ మాత్రమే అందుబాటులో ఉంది. బ్యాంకు రుణంతో పాటు బీమా సౌకర్యంతో ఈ మిషిన్స్‌ను అందుబాటులోకి తీసుకునున్నారు. రిఫ్రిజిరేట్ కంటే తక్కువ ధరకే ఈ యంత్రాన్ని అందుబాటులోకి తీసుకురానున్నాము’ అని చెప్పుకొచ్చారు. జెమ్ ఓపెన్ క్యూబ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూపొందిచిన ఈ మిషన్ ప్రంపంచలో తొలి టీ ఆటోమేటిక్ వెండింగ్ మెషీన్‌గా పేరు తెచ్చుకుంది. హైటెక్ సిటీలోని అవాసా హోటల్‌లో నిర్వహించిన మెషిన్ ప్రారంభోత్సవానికి ఎంపీ రంజిత్ రెడ్డి, సిటీ నటుడు మంచచు మనోజ్‌తో పాటు మరికొందరు ప్రముఖులు హాజరయ్యారు. ఈ మెషిన్స్ ద్వారా స్వయం ఉపాధి లభిస్తుందని వినోద్ కుమార్ చెబుతున్నారు. వినోద్ కుమార్ ఆవిష్కరణను ప్రముఖులు అభినందించారు.

## తెలంగాణలో కేసీఆర్‌కు నూకలు చెల్లాయి

### టిపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

**హైదరాబాద్**



తెలంగాణ లో కేసీఆర్‌కు నూకలు చెల్లాయని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. “ఇక తెలంగాణను పాలించే అర్హత కేసీఆర్‌కు లేదు. కేసీఆర్ దోపిడికి 4 కోట్ల ప్రజలు బలి అయ్యారు. పదేళ్లలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కేసీఆర్ బొందలగడ్డ రాష్ట్రంగా మార్చారు. ఇక కేసీఆర్ అరాచక పాలనను భరించే ఓపిక ప్రజలకు లేదు. తెలంగాణను కేసీఆర్ నుంచి విముక్తి కలిగించేందుకే కాంగ్రెస్‌లో నేతలు చేరుతున్నారు. ఈ చేరికలు గాలివాటం చేరికలు కాదు. ఈ చేరికలు తెలంగాణలో కేసీఆర్ వ్యతిరేక రాజకీయ పునరేకీకరణ కోసమే. ఈ చేరికలు తెలంగాణ ప్రజల చైతన్యానికి ప్రతీక. తెలంగాణ దారిదోపిడీ దొంగలు హరీష్, కేటీఆర్. కేసీఆర్ పుట్టకపోయుంటే తెలంగాణ వచ్చేది కాదని కేటీఆర్ అన్నారు. కేటీఆర్ పుట్టకముందే తెలంగాణ ఉద్యమం పుట్టింది. పాలమూరు బిడ్డ చిన్నారెడ్డి ఆనాడు ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఎలక్షన్లు, కలెక్షన్ల కోసమే 2001లో కేసీఆర్ టీఆర్ఎస్ పెట్టారు. 22 ఏళ్లు జెండా మోసిన గంగాపురం రాజేందర్‌కు న్యాయం జరిగిందా? దోపిడీదారులను పొలిమేరలు దాటే వరకు తరమాలి. ఆ బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుంది. నల్లమల అడవుల్లో అచ్చంపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు రావాలి.” అని రేవంత్ అన్నారు.

## పరిపాలనను ప్రజలకు చేరువ చేసేందుకే వార్డు ఆఫీస్ వ్యవస్థ

**హైదరాబాద్ :**



రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి వేడుకల్లో భాగంగా ఈరోజు అమీర్‌పేటలోని 98వ వార్డు కార్యాలయంలో పట్టణ ప్రగతి కార్యక్రమం లో బాగంగా పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పారిశుధ్య కార్మికుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వార్డు కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ.. పరిపాలనను ప్రజలకు చేరువ చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం వార్డు ఆఫీస్ వ్యవస్థకు శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలోనే తొలిసారిగా విద్యుత్, నీటి సరఫరా, ఎంటమాలజీ, కమ్యూనిటీ వార్డు ఆర్గనైజర్‌తో సహా పదకొండు పట్టణ సేవలను అధికారులు వార్డు కార్యాలయం నుంచి అందించనున్నారు. దీంతో ప్రజలు ప్రధాన కార్యాలయానికి, జోనల్ కార్యాలయాలకు వెళ్లకుండానే తమ ప్రాథమిక సమస్యలను పరిష్కరించుకోగలుగుతారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 142 పట్టణ స్థానిక సంస్థలతోపాటు జీహెచ్ఎంసీ, ఇతర మున్సిపల్ కార్పొరేషన్లలో ఈరోజు పట్టణ ప్రగతిని జరుపుకుంటున్నట్లు తెలిపారు. పట్టణాభివృద్ధిలో గత తొమ్మిదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలపై ఈ రోజు చర్చిస్తారు. వేగవంతమైన పట్టణీకరణ కారణంగా పట్టణ ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాల అవసరం ఎంతైన ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రోడ్లు, ఫ్లై ఓవర్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, పట్టణ పచ్చదనాన్ని పెంపొందించడం, సురక్షితమైన తాగునీటిని అందించడం వంటి వాటి ద్వారా ప్రధాన మౌలిక సదుపాయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. వికేంద్రీకృత పరిపాలన ఆవశ్యకతపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది, ఫలితంగా వార్డు కార్యాలయ వ్యవస్థను తీసుకోని దీని ద్వారా అన్ని ప్రాథమిక పట్టణ సేవలు వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఈ కార్యాలయం నుండి అందిస్తారు. వార్డులోని సీనియర్ సిటిజన్‌లు స్వచ్ఛందంగా వివిధ సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నందుకు వారిని అభినందించిన ప్రధాన కార్యదర్శి, వృద్ధులను చూసి యువత స్ఫూర్తి పొంది సమాజాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు మరింత బాధ్యతగా వ్యవహరించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఆమె కోరారు. అనంతరం పారిశు ధ్య కార్మికులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సత్కరించి సర్టిఫికెట్లు అందజేశారు. జోనల్ కమిషనర్ రవికిరణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చోరీ సొత్తును స్వాధీనపరచుకున్న పోలీసులు

**రామచంద్రాపురం**

ఈ నెల 8 వ తారీకు మాచవరం గ్రామానికి చెందిన నల్లమిల్లి దారారెడ్డి రామచంద్రపురంలో ఎస్బిఐ, హెచ్డిఎఫ్సి బ్యాంకుల్లో డ్రా చేసిన 3,55000 సొమ్ము ను హోండా యాక్టివా బండిలో పెట్టి పార్కింగ్ చేసి ఏ టి ఏం లోపటికి వెళ్ళగా హోండా యాక్టివా మోటారు సైకిల్ డిక్కీ ని గుర్తుతెలియని వ్యక్తులు నకిలీ తాళంచెవి తో ఓపెన్ చేసి దానిలో ఉన్న 3,55000 నగదును నిందితులు అపహరించారు. దీనిపై రామచంద్రపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. వాహనాలు తనిఖీల్లో భాగంగా ఉత్తరప్రదేశ్ కు చెందిన ముఖేష్ కుమార్, రోహిత్ కుమార్ లను అదుపులోకి తీసుకుని వారిని విచారించగా నగదు అపహరించినట్లు నిందితులు వెల్లడించారు. వారి వద్ద నుంచి 3.55 లక్షల నగదును రికవరీ చేసినట్లు రామచంద్రపురం డిఎస్పి టి ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు. పలు చోరీ కేసులలో ఇరువురు ప్రధాన నిందితులుగా ఉన్నట్లు డిఎస్పి మీడియాకి వెల్లడించారు


## శ్రీవారి సేవలో పుదుచ్చేరి ప్రధానకార్యదర్శి రాజీవ్ వర్మ

**ద్వారకాతిరుమల,**

చిన్న తిరుమలేశుని ఆలయాన్ని పుదుచ్చేరి కేంద్రం పాలిత ప్రాంత ప్రధానకార్యదర్శి రాజీవ్ వర్మ సందర్శించారు. కుటుంబసమేతంగా శుక్రవారం ఉదయం ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు దేవాలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా ఆలయ ఆలయ ప్రాంగణములో ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం స్వామి, । అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. ఆతరువాత ఆలయ మ ముఖమండపంలో అర్చకులు ఆయనకు శ్రీవారి శేషవస్త్రాన్ని కప్పి వేదాశీర్వచనాన్ని పలికారు. ఈసందర్భంగా ఆలయ ఈవో ఎం వెంకటరాజు ఆయనకు స్వామివారి మెమెంటోను, ప్రసాదాలను అందచేశారు.

## గల్ఫ్ జెఏసి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా చిలుముల రమేష్

**జగిత్యాల**



దుబాయి, యూఏఈ లో 16 సంవత్సరాలు పనిచేసిన అనుభవం, అక్కడ మన గల్ఫ్ కార్మికుల కోసం చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి చిలుముల రమేష్ ను గల్ఫ్ జెఏసి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ జెఏసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ తెలిపారు. శుక్రవారం నాడు జగిత్యాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ మేరకు రమేష్ కు నియామక పత్రం అందజేశారు. గల్ఫ్ వలస కార్మికుల హక్కులు, సంక్షేమం పట్ల రమేష్ కు ఉన్న నిబద్ధత, నాయకత్వ లక్షణాలను గల్ఫ్ జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వదేశ్ పరికిపండ్ల కొనియాడారు. ఈ సందర్భంగా చిలుముల రమేష్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజలు గత యాభై ఏళ్లుగా గల్ఫ్ దేశాలకు ఉద్యోగం, ఉపాధి కోసం వెళు తున్నారని అన్నారు. సురక్షితమైన, చట్టబద్ధమైన వలసల కోసం... అవగాహన, చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తామని, హక్కుల కోసం పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి బూత్కురి కాంత, దుబాయిలో ప్రముఖ సోషల్ వర్కర్ ఉట్నూరి రవి, దుబాయి ఎల్లాల శీనన్న సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, నరసింహునిపేట సర్పంచ్ బాబు స్వామి, ఇంజపురి తిరుపతి, బడుగు ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పీడిత ప్రజల హక్కుల నేతలపై “ఉపా” దేశ ద్రోహ కేసులా?

**మల్లేపల్లిప్రభకర్ సీపీఐ( యం ఎల్) పార్టీ కార్యదర్శి**

**హైదరాబాద్**

దేశంలో ని సహజ సంపద మరియు ప్రజల ఆస్తులు బ్యాంకులో డబ్బు ,భు సంపద, అంతా దోపిడీ చేస్తూ దిపిడీ మా జన్మ హక్కు, అంటూ దోపిడీని చెట్టా బద్దం చేసి మరీ దోసుకెలుతున్న బడ బబులను వదిలిదేశ సంపద,సహజ వనరులు ప్రజలా అస్తి వాటిపై ఆధారపడి జీవిస్తున్న అమాయక ఆదివాసీలు,దళితులు,పీడితుల హక్కుల కోసం,కేంద్ర,రాష్ట్ర,దళారీ,బూర్జువా,దోపిడీ ప్రభుత్వాలకు వ్యేతే రేకంగ పోరాడుతున్న అభ్యుదయ, రచయితలు,మేధావుల పై “ఉపా”దేశ ద్రోహం” మావోయిస్టు ల పేరుతో అక్రమ కేసులు నమోదు చేయడం దోపిడీ ప్రభుత్వాల పిరికిత నానికి నిదర్శనమని సిపిఐ( యం ఎల్) పార్టీ జాతీయ కార్యదర్శి మల్లే పల్లిప్రభకర్ విమర్శించారు. కెసిఆర్ నియంత్రణ దొరనితో ఇవి జరుగుతున్నాయన్నారు. నల్లమల అడవులు తనా సొంత జగిరుగా భావిస్తూ ఇప్పటికే కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం తండ్రి,కొడుకులు, పోటీపడి వారి అడుగులకు మడుగులు వొతుతున్నరు ,వీరికి,అధికార దాహంతో పాటు, భూ దాహం తీరలేదు,హైద్రాబాద్ తో పాటు చుట్టూ పక్కలా విలువైన భూములను వేరే బ్రోకర్ అవుటరం ఎత్తి అమ్ముకుంటున్నారు ,రాష్ట్ర నీ లో ప్రజలు నివాసం కోసం గుడిసెలు వేసుకుంటే వాటిని కూల్చి,పెదాలపై పోలీస్ కేసులు నమోదు చేస్తూ పెదాలను మానసిక,ఆర్థిక,శారీరకంగా వేధిస్తున్నారన్నారు. కర్ణాటకలో బీజేపీ కి పట్టినా గతే తెలంగాణా లో బిఆర్ఎస్ కు కు పడుతుందని ప్రబాకర్ హెచ్చరించారు. కర్ణాటకలో బీజేపీ కి వ్యేతి రేకంగా,అక్కడి మేదావులు ,రచయితలు, కవులు,కళాకారులు ,బీజేపీ ఓటమికి బలమైన కారణంఇప్పుడు కెసిఆర్ కు అదే బాయం పట్టుకుంది కెసిఆర్ నియంత పోకడలు,గడిలపాలనా,దొరతననికి వేత్రేరేకంగ , ఇక్కడి దావులు ,కవులు ,కళాకారులు, అభ్యుదయ వదల నుండే తన రాజకీయ పతనం జరుగుతుందనే భయంతో ఇక్కడి మేదావులు, కవులు, కళాకారులు, రచయితలు, అభ్యుదయ వదులపై తాడ్వాయి పోలీసులతో “ఉపా” మావోయిస్టు”దేశద్రోహం లాంటి అక్రమా కేసులు నమోదు చేహినీచడం పిరికి చర్య వీరిపై నమోదు చేసినా అక్రమా కేసులను బేషరతుగా యెత్తి వేయాలని సీపీఐ( యం ఎల్) పార్టీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కు డిమాండ్ చేస్తున్నది లేని పక్షంలో ప్రజల ఆందోళనలకు పూర్తి బాధ్యత ప్రభుత్వాలదే అని ప్రబాకర్ హెచ్చరించారు.

# ఆదిపురుష్... రామాయణానికి మోడ్రన్ టచ్

వాల్మీకి రాసిన రామాయణంలో అరణ్య కాండ, యుద్ధ కాండ ఆధారంగా రూపొందిన సినిమా 'ఆదిపురుష్'. రాఘవునిగా ప్రభాస్, జానకిగా కృతి సనన్, లంకేశుడిగా సైఫ్ అలీ ఖాన్ నటించారు. ఓం రౌత్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఎలా ఉంది? జానకి (కృతి సనన్), శేషు (సన్నీ సింగ్)తో కలిసి రాఘవుడు (ప్రభాస్) వనవాసానికి వెళతాడు. అతడిని చూసిన సూర్పణఖ మనసు పారేసుకుంటుంది. తన భర్తగా ఆహ్వానిస్తుంది. 'నేను వివాహితుడిని. క్షమించండి' అని రాఘవుడు వెళ్ళిపోతాడు. సీతను చంపాలని విఫల యత్నం చేస్తుంది. సూర్పణఖ (తృప్తి) ముక్కుకు శేషు వేసిన బాణం తగులుతుంది. అవమానంతో లంకకు వెళ్లిన సూర్పణఖ... అన్నయ్య లంకేశుడు (సైఫ్ అలీ ఖాన్) దగ్గర సీత అందం గురించి గొప్పగా వర్ణిస్తుంది. సాధువు వేషధారణలో వెళ్లిన లంకేశుడు... సీతను అపహరించి లంకకు తీసుకొస్తారు. జానకిని పొందడానికి వానర సైన్యంతో కలిసి రాఘవుడు చేసిన యుద్ధం ఎలా ఉంది? ఆ తర్వాత ఏమైంది? అనేది వెండితెరపై చూసి తెలుసుకోవాలి. ప్రేక్షకులకు తెలియని కథను ఎలా చెప్పినా ఓకే. కానీ, తెలిసిన కథను ఆసక్తికరంగా చెప్పాలి. చిత్రసీమ అనుసరించే సూత్రం ఇది.

రామాయణం కథ అందరికీ తెలుసు. ఆల్రెడీ బోలెడు సినిమాలు వచ్చాయి. మరి, 'ఆదిపురుష్' దర్శక నిర్మాతలు ఎలా తీశారు? ఈతరం ప్రేక్షకులకు సైతం మెచ్చేలా తీశామని చెప్పిన మాటల్లో నిజమెంత? ప్రజలకు తెలిసిన రామాయణానికి ఓం రౌత్ మోడ్రన్ టచ్ ఇచ్చారు. కథ, కథనాల్లో పెద్ద పెద్ద మార్పులు ఏమీ చేయలేదు. కానీ, కొన్ని విషయాల్లో క్రియేటివ్ ఫ్రీడమ్ తీసుకున్నారు. ముఖ్యంగా గెటప్స్ విషయంలో! లంకాధిపతి రావణుడి ఆహార్యం విషయంలో మరోసారి విమర్శలు వచ్చే అవకాశం ఉంది. రాముడు లంకకు వెళ్లిన తర్వాత వచ్చే ఓ సన్నివేశం విషయంలో కూడా! కథ, కథనాలు, పురాణ ఇతిహాస గ్రంథంలో ఏముంది? అనేది పక్కన పెట్టి ఓం రౌత్ ఎలా తీశారు? అనే విషయానికి వస్తే... విజువల్స్ పరంగా కొత్తగా ఉంటుంది. త్రీడీ ఎఫెక్ట్స్ కొన్ని బావున్నాయి. అయితే... భావోద్వేగాల పరంగా సినిమా బ్యాక్ సీట్ తీసుకుంది. ప్రీ ఇంటర్వెల్ యాక్షన్ సీక్వెన్సులో ఉన్న ఇంటెన్సిటీ, ఆ సీన్ ఇచ్చే కిక్... సెకండాఫ్‌లో వార్ సీక్వెన్సులు ఇవ్వలేదు. అక్కడ విజువల్స్ మీద పెట్టిన దృష్టి సన్నివేశాల మీద పెట్టలేదు. తెలిసిన కథే కావడంతో చాలా నిదానంగా ముందుకు వెళుతున్న ఫీలింగ్ కలుగుతుంది.

'ఆదిపురుష్' ప్రథమార్థం నిదానంగా ఉన్నప్పటికీ... కంప్లైంట్స్ పెద్దగా లేకుండా ముందుకు వెళుతుంది. విశ్రాంతి తర్వాత వచ్చే యుద్ధ సన్నివేశాలు, డైలాగులు బాహుబలిని గుర్తు చేస్తాయి. 'బాహుబలి' యుద్ధాన్ని కొత్తగా చూసినట్టు ఉంటుంది. రాముడు బాణం విసిరే స్టైల్, ఆ సీన్స్ మాత్రం ఆకట్టుకుంటాయి. 'ఆదిపురుష్' నిడివి మూడు గంటలు! అయితే... పాటలు, నేపథ్య సంగీతం చాలా వరకు ఆ ఫీలింగ్ లేకుండా చేశాయి. విజువల్ ఎఫెక్ట్స్, మ్యూజిక్ వల్ల తెరపై వచ్చేవి తెలిసిన సన్నివేశాలే అయినప్పటికీ కొత్త అనుభూతి కలుగుతుంది. రామ జోగయ్య శాస్త్రి సాహిత్యం బావుంది. విజువల్ ఎఫెక్ట్స్ ఎక్స్ట్రాడినరీ అని చెప్పలేంకంప్లైంట్స్ ఉన్నాయి. కానీ, ఓకే. టీజర్ విడుదలైన తర్వాత వచ్చిన విమర్శలు అయితే రావు. ఇప్పటి వరకు రామాయణం ఆధారంగా వచ్చిన సినిమాలు చూసి ఓ అంచనాతో థియేటర్లలోకి వెళ్లిన ప్రేక్షకులకు... సినిమా ప్రారంభం నుంచి ఓం రౌత్ సర్‌ప్రైజ్ చేశారు. 'వానర సైన్యం చూస్తే ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్'లో వానరాలు గుర్తుకు వస్తాయి. లంకలో రావణుడి సైన్యం చూస్తే హాలీవుడ్ సినిమాల్లో క్యారెక్టర్లు చూసినట్టు ఉంటాయి. నటీనటులు ఎలా చేశారు? : రాఘవుడు / రాముని పాత్రలో ప్రభాస్ ఒదిగిపోయారు. ఆయన అభినయం, ఆహార్యం ప్రేక్షకులను మెప్పిస్తుంది. జానకి / సీతగా కృతి సనన్ కనిపించే సన్నివేశాలు తక్కువ. ఉన్నంతలో



చక్కగా చేశారు. ముఖ్యంగా భావోద్వేగ సన్నివేశాల్లో అభినయం ఆకట్టుకుంటుంది. ప్రభాస్, కృతి సనన్ జోడీ బావుంది. వాళ్ళిద్దరి సన్నివేశాలు బావున్నాయి. రావణ బ్రహ్మ / లంకేశుడి పాత్రలో సైఫ్ అలీ ఖాన్ ఆహార్యం, నటన మెప్పించడం కష్టం. ఆయన నడక అదో రకంగా ఉంది. ప్రభాస్ కంటే సైఫ్ అలీ ఖాన్ స్క్రీన్ టైమ్ ఎక్కువ. హిందీ ప్రేక్షకుల సంగతి ఏమో కానీ తెలుగు ప్రేక్షకులను సైఫ్ శాటిస్‌పై చేయలేరు. శేషు / లక్ష్మణుడిగా సన్నీ సింగ్, భజరంగ్ / హనుమంతుని పాత్రలో దేవదత్త తదితరులు పాత్రల పరిధి మేరకు నటించారు. మండోదరిగా సోనాల్ చౌహాన్ రెండు సన్నివేశాల్లో కనిపించారు. : 'ఆదిపురుష్'... ఇది మోడ్రన్ రామాయణం! పురాణ కథకు మోడ్రన్ టచ్ ఇస్తూ తీసిన సినిమా. ఎటువంటి అంచనాలు పెట్టుకోకుండా వెళితే ఓకే. ఎంజాయ్ చేయవచ్చు. రావణుడి గెటప్, మిగతా విషయాలు ఆలోచిస్తూ కూర్చుంటే కష్టమే! రావణుడి గెటప్, లంక అలా ఉందేంటి? అంటూ ఆలోచిస్తూ కూర్చుంటే కష్టమే! ఇది రామాయణమేనా? లేదంటే మరొక కథా? అనే సందేహం కలుగుతుంది. అజయ్ - అతుల్ పాటలు, సంచేత్ - అంకిత్ నేపథ్య సంగీతాన్ని ప్రత్యేకంగా ప్రశంసంచాలి.

# విశ్వక్ సేన్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ లో రత్నమాలగా విలక్షణ నటి అంజలి



ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ తో కలిసి అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే అత్యంత వైవిధ్యమైన చిత్రాలను నిర్మిస్తోంది. నిర్మాతలు సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్యలు గొప్ప అభిరుచితో నిర్మిస్తున్న చిత్రాలకు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది.

ఇప్పుడు ఈ ప్రముఖ నిర్మాణ సంస్థ నుంచి ఆసక్తికరమైన చిత్రం 'వస్తోంది. ఈ సినిమాలో బహుముఖ ప్రతిభావంతుడు, యంగ్ అండ్ డైనమిక్ హీరో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్నారు. ఈ యాక్షన్ డ్రామా చిత్రంలో యువ నటుడు విశ్వక్ సేన్ క్రూరమైన పాత్రను పోషిస్తున్నారు. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ చిత్రానికి కృష్ణ చైతన్య రచయితగా, దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. విలక్షణ నటి అంజలి పుట్టినరోజు(జూన్ 16) సందర్భంగా ఈ సినిమా నుంచి ఆమె ఫస్ట్‌లుక్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సినిమాలో ఆమె రత్నమాలగా కనిపించనున్నారు. అంజలి ఉత్తమమైన పాత్రలను, స్క్రిప్ట్‌లను ఎంచుకుంటారు. ఆమెకు ప్రేక్షకులలో మంచి ఫాలోయింగ్ ఉంది. రత్నమాలగా ఆమె మాస్ ప్రేక్షకులను అలరించనున్నారు. లిటిల్ మేస్ట్రో యువన్ శంకర్ రాజా ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. ఆయన సంగీతం సినిమాలకు ప్రధాన బలంగా నిలుస్తుందని చిత్ర బృందం చెబుతోంది. ఇప్పటికే విడుదలైన విశ్వక్ సేన్ గంగానమ్మ జాతర, రాగ్స్ టు రిచ్స్ పోస్టర్లు విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలను పెంచేశాయి. క్రూరమైన వ్యక్తి కథను చూసేందుకు సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.

తారాగణం: విశ్వక్ సేన్

# జిలేబి' టీజర్ విడుదల

సూపర్ హిట్ చిత్రాల దర్శకుడు కె. విజయభాస్కర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఫన్ ఫుల్ ఎంటర్ టైనర్ 'జిలేబి'. ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ ఎస్ ఆర్ కే ఆర్ట్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అంజు అశ్రాని చిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో శివాని రాజశేఖర్ కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన 'జిలేబి' ఫస్ట్ లుక్ గ్లింప్స్ మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా విడుదల చేసిన ఈ చిత్రం టీజర్ ఫన్ టాస్టిక్ ట్రీట్ ని ఇచ్చింది. "మా హాస్టల్ లో వున్నది స్టూడెంట్స్ కాదు వజ్రాలు. 24 హావర్స్ చదువుతూనే వుంటారు" అని రాజేంద్ర ప్రసాద్ డైలాగ్ తో మొదలైన టీజర్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైనర్ గా సాగింది. టీజర్ మిడిల్ లో వచ్చిన హారర్ ఎలిమెంట్ హిలేరియస్ గా అనిపించింది. దర్శకుడు విజయ్ భాస్కర్ ఫన్ ఫుల్ యూత్ ఎంటర్ టైనర్ అందించబోతున్నారని టీజర్ చూస్తే అర్థమౌతుంది. టీజర్ లో శ్రీకమల్, శివాని రాజశేఖర్ ప్రెజెన్స్ ఆకట్టుకుంది. మణిశర్మ అందించిన నేపథ్య సంగీతం ఫన్ ని మరింత ఎలివేట్ చేసింది. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి. మొత్తానికి ఈ టీజర్ 'జిలేబి' హిలేరియస్ ఫన్ ఫుల్ రైడ్ అనే భరోసా ఇచ్చింది.

ఈ చిత్రానికి సతీష్ ముత్యాల సినిమాటోగ్రఫర్ గా, ఎం.ఆర్. వర్మ ఎడిటర్ గా పని చేస్తున్నారు.

తారాగణం: శ్రీకమల్, శివాని రాజశేఖర్, రాజేంద్ర ప్రసాద్, మురళీ శర్మ, గెటప్ శ్రీను, గుండు సుదర్శన్, బిత్తిరి సత్తి తదితరులు.



Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950